నమస్తే తెలంగాణ
నిజామాబాద్
వాతావరణం
గరిష్ఠం 30.4°
కనిష్ఠం 15°
శుక్రవారం 5, జనవరి 2018 ntnews.com ntnizamabad.com పేజీలు : 20



మాట్లాడుతున్న జి. వివేక్

ఇందూరులో
క్రికెట్ అకాడమీ

- అత్యాధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తాం
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జి.వివేకానంద్
- ముగిసిన జి. వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ 20 క్రికెట్ లీగ్ టోర్నీ

8

జిల్లాలో క్రికెట్ అభివృద్ధికి, గ్రామీణ క్రీడాకారులకు అవకాశాలు కల్పించడానికి నిజామాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో అత్యాధునిక సౌకర్యాలతో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ సలహాదారు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. వివేకానంద్ తెలిపారు. నాగారం రాజారాం స్టేడియంలో జి. వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ 20 క్రికెట్ లీగ్ టోర్నీ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తన తండ్రి స్మారకార్థం నిర్వహించిన ఈ టోర్నీకి 32 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఏడాది టోర్నీని మరింత పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.

-నిజామాబాద్ స్పోర్ట్స్


సారంగపూర్ వద్ద కొనసాగుతున్న పంప్ హౌస్ పనులు

వడివడిగా..

- చురుగ్గా సాగుతున్న కాళేశ్వరం ప్రాజెక్టు 20వ ప్యాకేజీ పనులు
- సారంగపూర్ వద్ద పంప్‌హౌస్ నిర్మాణం వేగవంతం
- 18 కిలో మీటర్లకు 15.5 కి.మీ పూర్తయిన సొరంగం తవ్వకం
- రైతుల హర్షం.. ఉమ్మడి జిల్లాకు వరం

వివరాలు 3 లో...

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు 20వ ప్యాకేజీ పనులు జిల్లాలో వడివడిగా కొనసాగుతున్నాయి. లక్షలాది ఎకరాల బీడు భూములను నీటితో తడిపి రైతుల సాగునీటి కష్టాలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలతో ఈ పనులు చేపడుతున్నది. 20వ ప్యాకేజీ పనులను రాష్ట్ర ప్రభుత్వం రూ.892 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటి వరకు సుమారు రూ.500 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. నవీపేట్ మండలంలోని బినోల గ్రామ సమీపంలో ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ (గోదావరి నీరు)ను అప్రోచ్ కాలువ ద్వారా 2.2 కిలోమీటర్ల దూరం వరకు మళ్లిస్తారు. ఇక్కడి నుంచి సొరంగం ద్వారా 18కిలోమీటర్ల దూరంలోని సారంగపూర్ శివారులో పంప్‌హౌస్ వరకు నీటిని తీసుకువస్తారు. ఇప్పటి వరకు సొరంగం పనులు 15.5 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి. ఇక్కడి నుంచి మంచిప్ప రిజర్వాయర్‌లో నీటిని నింపి 21వ ప్యాకేజీ ద్వారా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సుమారు 2.40లక్షల ఎకరాలకు సాగునీటిని అందించనున్నారు.

-నిజామాబాద్ రూరల్

బోధన్ సబ్ కలెక్టర్
బాధ్యతల స్వీకరణ

- సిక్తాపట్నాయక్ నుంచి బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంతి
- సమర్థవంతంగా విధులు నిర్వర్తిసానని వెల్లడి

20



3

'ప్రక్షాళన'పై
పర్యవేక్షణ



- భూరికార్డుల సరళీకరణ ప్రక్రియను తనిఖీ చేసేందుకు ఐదు బృందాలు
- ఏర్పాటు చేసిన ఇన్‌చార్జి కలెక్టర్
- కలెక్టర్ సహా ఐదుగురు అధికారులతో ఏర్పాటు
- కేటాయించిన మండలాల్లో తనిఖీలు షురూ
- పొరపాట్లు ఉంటే సరిదిద్దేందుకు అవకాశం
- పారదర్శక భూ రికార్డుల కోసం నిర్ణయం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను జిల్లాలో రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీగా పూర్తి చేసింది. నందిపేట్ తదితర మండలాల్లో అక్కడక్కడా అధికారులు చేతివాటం ప్రదర్శించారని, పహాణీల్లో పేరు నమోదు చేయించుకునేందుకు డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై అప్పుడే లోతుగా విచారణ జరిపించిన ఇన్‌చార్జి కలెక్టర్.. అలాంటిది ఏమీ లేదని ధ్రువీకరించారు. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా జరిగిన భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చేందుకు, పొరపాట్లుంటే సరిదిద్ది అక్రమాల అంతు చూసేందుకు ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా జిల్లాలో అధికారులతో కూడిన ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలకు మండలాలను విభజించారు. కలెక్టర్, ఇద్దరు ఆర్డీవోలు, సబ్ కలెక్టర్, డీఆర్డీవో .. ఇలా ఐదుగురు బృందాలుగా ఏర్పడి వారికి కేటాయించిన మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలిస్తారు.

-నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి

బిల్ కలెక్టర్‌పై కత్తితో దాడి



దాడిలో గాయపడ్డ బిల్ కలెక్టర్ అఖిల్

కోటగిరి : మండలంలోని పొతంగల్ గ్రామ పంచాయతీ బిల్ కలెక్టర్ అఖిల్‌పై అదే గ్రామానికి చెందిన నయీమ్ కత్తితో దాడి చేశాడని కోటగిరి ఎస్సై రాజ్‌భరత్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి. పొతంగల్ గ్రామంలో పంచాయతీ బిల్ కలెక్టర్‌గా అఖిల్ విధులు నిర్వహిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన నయీం తండ్రికి వేలిముద్ర పడకపోవడంతో పింఛన్ ఇవ్వడంలో జాప్యం చేసాడు. ఇంటి వద్దకు వచ్చి తన తండ్రి వేలిముద్ర తీసుకోవాలని అఖిల్‌ను నయీం కోరగా తనకు వీలుకాదని అఖిల్ చెప్పాడు. దీంతో ఇద్దరి మద్య వాగ్వివాదం జరిగింది. గురువారం సాయంత్రం బిల్ కలెక్టర్ అఖిల్ బోధన్ వెళ్లేందుకు బస్టాండ్ వద్ద బస్సు ఎక్కే సమయంలో నయీం కత్తితో దాడి చేశాడని ఎస్సై పేర్కొన్నారు. స్థానికులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం బోధన్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి రిఫర్ చేశారు. అఖిల్ తమ్ముడు ఖలీల్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వివరించారు.

పొలంలో రైతు మృతి



పంట పొలంలో పడి మృతిచెందిన భూపతి

నిజామాబాద్ క్రైం: జిల్లాకేంద్రంలోని అర్సపల్లికి చెందిన రైతు ప్రమాదవశాత్తు పంట పొలంలో పడిపోయి మృతిచెందిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. అర్సపల్లి ప్రాంతానికి చెందిన మట్టెల భూపతి(44) అనే వ్యక్తి ఉదయం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. పొలంలో పనిచేస్తుండగా మూర్చ వచ్చి బురదలో పడి ఊపిరాడక చనిపోయాడు. స్థానికులు వచ్చి చూడగా అప్పటికే భూపతి స్పృహ తప్పి ఉన్నాడు. ఆయనను జిల్లాకేంద్ర ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లుగా గుర్తించారు. మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు నిజామాబాద్ ఆరో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.

పలువురికి జైలు శిక్ష

భీమ్‌గల్ : బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ, పేకాట ఆడుతున్న వారికి గురువారం ఆర్మూర్ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష విధించారని ఎస్సై సుఖేందర్‌రెడ్డి తెలిపారు.ఆరుబయట తాగుతూ పట్టుబడిన ఎండి.ఖలీంఖాన్, పోతుగంటి లక్ష్మణ్‌కు రెండురోజులు, పేకాట ఆడుతూ పట్టుబడిన గంగమోల్ల గంగారాం, గందం గంగాధర్,రాంచందర్‌కు పది రోజుల జైలు శిక్ష విధిస్తు తీర్పు నిచ్చారని, వీరిని రిమాండ్‌కు తరలించామని ఎస్సై పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

కమ్మర్‌పల్లి,నమస్తేతెలంగాణ : మండలంలోని బషీరాబాద్‌లో మారంపల్లి లావణ్య అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. కమ్మర్‌పల్లి ఎస్సై బి.మురళి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.వాల్గొట్‌కు చెందిన లావణ్యకు బషీరాబాద్‌కు చెందిన మారంపల్లి భూమేశ్వర్‌కు ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. ఆర్థిక ఇబ్బందులతో తరచూ వీరి మధ్య గొడవలు జరిగేవని ఆయన వివరించారు. దీనికి తోడు భర్త లావణ్యను అనుమానించేవాడని మంగళవారం సాయంత్రం వీరిద్దరి మధ్య గొడవ జరిగిందన్నారు. గొడవ జరిగిన అనంతరం భర్త భూమేశ్ పొలం పనులకు వెళ్లాడు. ఈ సమయంలో లావణ్య తన ఇంట్లోనే ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. లావణ్య తండ్రి గంటోజి ఆశన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.మృతురాలికి కూతురు సహస్ర, ఏదాదిన్నర వయసు కుమారుడు సాయికుమార్ ఉన్నారు.

అక్రమ కలప తరలిస్తుండగా వ్యాన్ పట్టివేత

రెంజల్ :మండలం గుండా అక్రమంగా తరలిస్తున్న కలపను రెంజల్ పోలీసులు పట్టుకోని గురువారం అప్పగించినట్లు ఫారెస్టు సెక్షన్ అధికారి బాబురావు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి రెంజల్ ఏఎస్సై వెంకన్న పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రెంజల్ మండలం బోర్గాం శివారులో అక్రమంగా టాటా ఏస్ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న కలపను వ్యాన్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్ తరలించినట్లు ఇన్‌చార్జి ఎస్సై టాటాబాబు తెలిపారు .వాటికి సంబంధించిన అనుమతి పత్రాలు లేక పోవడంతో ఫారెస్టు అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.పట్టుబడ్డ కలప విలువ సుమారు రూ 40వేలు ఉంటుందని తెలిపారు.

పిట్లం ...హత్యల కలకలం!

కామారెడ్డి / నమస్తే తెలంగాణ ప్రతినిధి

జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పిట్లం మండలం కంభాపూర్ శివారులో కాకివాగు పరివాహక ప్రాంతంలో వీఆర్‌ఏ బోయిని సాయిలు(36) హత్యకు గురయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్‌కు, వీఆర్‌ఏకు ఘర్షణ జరగడం... అదే ఆగ్రహంతో ట్రాక్టర్‌ను వీఆర్‌ఏపై ఎక్కించి హత్యచేసిన సంఘటన బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకొంది. పిట్లం మండలం గోద్మెగావ్, కల్లెడి, కారేగావ్, పిట్లం శివారు నుంచి కాకి వాగు పారుతుంటుంది. పిట్లం దాటిన తర్వాత ఈ కాకి వాగు... నల్లవాగులో కలుస్తుంది. ఈ రెండు కలిసి మంజీరలో కలుస్తాయి. మంజీరా పరివాహక ప్రాంతంతోపాటు కాకి వాగు, నల్లవాగుల్లో అక్కడక్కడ ఇసుక నిల్వలు ఉన్నాయి. స్థానికంగా ఉన్న ఇసుక వ్యాపారులు కాకి వాగు నుంచి ఇసుకను తరలించి విక్రయిస్తుంటారు. ఇక్కడ ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులులేవు. ఎక్కువగా ట్రాక్టర్లలో ఇసుక రవాణా అవుతుంది. అదే క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఏపీ 25 ఏఎల్ 7645 నెంబరు గల ట్రాక్టర్‌ను వేసుకొని అంబయ్య అనే డ్రైవర్ కాకి వాగులోకి వెళ్లారు. కారేగావ్- కంభాపూర్ గ్రామాల మధ్య ఉన్న ఒక రేవులోకి వెళ్లి ఇసుక తీసుకొస్తుండగా.. కారేగావ్‌కు చెందిన బోయిని సాయిలు(36) అనే వీఆర్‌ఏ అడ్డుకోవడానికి వెళ్లారు. ఆ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్ అంబయ్యకు, వీఆర్‌ఏ సాయిలుకు ఘర్షణ జరిగింది. సాయిలు అడ్డుగా ఉన్నప్పటికీ డ్రైవర్ అంబయ్య ఆవేశంతో ట్రాక్టర్‌ను తోలుకొని వెళ్లారు. దీంతో సాయిలు ట్రాక్టర్ చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం ఉదయం ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. వీఆర్‌ఏ సాయిలు భార్య సాయవ్వ ఫిర్యాదు మేరకు పిట్లం పోలీసులు కేసు నమోదు చేశారు. డ్రైవర్ అంబయ్యతోపాటు ట్రాక్టర్ యజమాని దుర్గయ్యపై కేసు నమోదు చేశారు. సాయిలు మృతి స్థానికంగా కలకలం రేపింది. గ్రామస్తులంతా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సాయిలు మృతికి కారకులైనవారిని శిక్షించాలని ఆందోళన చేపట్టారు. అదే సమయంలో ఇసుక రవాణాతో సంబంధం ఉన్న ఒక వ్యాపారి కనిపించడంతో అతనిపై దాడి చేశారు. ఆ తర్వాత పోలీసులు రంగప్రవేశంచేసి పరిస్థితిని అదుపులోకి



సంఘటన స్థలం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

తీసుకొచ్చారు. ఇసుక అక్రమ రవాణాకు పోలీసులు సహకరిస్తున్నారని, స్మగ్లర్లకు వత్తాసు పలుకుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పిట్లం ఎస్సై అంతిరెడ్డికి గ్రామస్తులకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆ తర్వాత పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ దుర్ఘటనలో అసువులు బాసిన సాయిలుకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల రోధనలతో కారేగావ్, కంభాపూర్ గ్రామాల్లో ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సాయిలు హత్యకు కారకులుగా భావిస్తున్న ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ అంబయ్య, యజమాని దుర్గయ్యలను అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా పిట్లం మండలం కారేగావ్ నివాసి అయిన సాయిలు... అదే మండలంలోని మార్దండ గ్రామంలో వీఆర్‌ఏగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వాస్తవానికి కారేగావ్- కంభాపూర్ గ్రామాలు సాయిలు పరిధిలోకి రావు. మార్దండ వీఆర్‌ఏగా విధులు నిర్వర్తిస్తున్న సాయిలు... తన స్వగ్రామం కారేగావ్ శివారులో ఇసుక తరలింపును అడ్డుకోవడానికి వెళ్లడంపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కోణంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు కేసు విచారణ చేస్తున్నారు. సాయిలు హత్యకు సంబంధించి రకరకాల ఊహాగానాలు గురువారం వినిపించాయి. సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి మండలం దామర గిద్ద గ్రామానికి చెందిన ఇటుక ట్రాక్టర్ బుధవారం అర్ధరాత్రి కారేగావ్- కంభాపూర్ శివారులోకి వచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. వీఆర్‌ఏ సాయిలు ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి ఊరి బయటకు వెళ్లారని, వాగు ఒడ్డుకు పడుకొని ఉండగా సదరు ట్రాక్టర్ పైనుంచి పోయిందనే వాదనా వినిపిస్తున్నది. ప్రస్తుతానికైతే అందరూ ఇసుక మాఫియా చేసిన హత్యగానే భావిస్తున్నారు. పోలీసులు ఇసుక ట్రాక్టర్, డ్రైవర్, ఓనర్లపైనే కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ దారుణ హత్య

పిట్లం శివారులో గురువారం మరో హత్య వెలుగులోకి వచ్చింది. గుర్తు తెలియని మహిళ... గుర్తుతెలియని దుండగుల చేతిలో హత్యకు గురైనట్లు, ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి జరిగినట్లు భావిస్తున్నారు. చక్కటి శరీర సౌష్టవం కలిగిన సదరు మహిళపై లైంగిక దాడిచేసి హత్య చేసినట్లు, కిరోసిన్ - పెట్రోల్ పోసి కాల్చి చంపినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. హత్య చేసిన తర్వాత దహనం చేశారా? లేక సజీవ దహనం చేశారా? అనే వివరాలేవి ఇంకా తెలియరాలేదు. శరీరం కాలిపోయి, ముఖం గుర్తుపట్టడానికి వీలులేకుండా, మృతదేహంపై నూలుపోగు లేకుండా ఉండడాన్ని చూసి స్థానికులు కన్నీళ్ల పర్యంతమయ్యారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి గానీ, మండలాల నుంచి గానీ ఆ మృతదేహం గూర్చి పోలీసులను ఎవరూ సంప్రదించలేదు. దీంతో పిట్లం పోలీసులు గుర్తుతెలియని మహిళ హత్యగానే కేసు నమోదు చేశారు. పోలీసులే ఈ మిస్టరీని ఛేదించాల్సి ఉంది. పిట్లం మండల కేంద్రానికి శివారులో ఉన్న ఆయి చెరువు వద్ద జరిగిన మహిళ హత్యను చూసిన స్థానికులు... ఏడెనమిదేండ్ల క్రితం జరిగిన నాలుగు వరుస హత్యలను గుర్తుచేసుకున్నారు. అప్ప ట్లో ఒకరి తర్వాత ఒకరు... నలుగురు మహిళలు పిట్లం శివారులో హత్యకు గురయ్యారు. ఒంటరిగా ఉన్న మహిళపై లైంగిక దాడి చేయడం, అది వెలుగులోకి రాకుండా ఉండేందుకు హత్యచేసి చంపడం తరుచుగా జరిగాయి. ఆ నాలుగు హత్యలకు పిట్లంలో నివాసం ఉండే ఒక సైకోను బాధ్యునిగా గుర్తించి పోలీసులు అరెస్టు చేశారు. కొంతకాలం జైలులో ఉన్న ఆ సైకో ఇటీవల విడుదలై వచ్చాడు. ఈ తరుణంలో మరో మహిళ దారుణ హత్యకు గురి కావడంతో అంతా భయభ్రాంతులకు గురవుతున్నారు.

బస్సు కింద పడి విద్యార్థి దుర్మరణం



ప్రమాదానికి కారణమైన ఆర్టీస్ బస్ (ఇన్‌సెట్లో మృతుడు మదన్ కుమార్ ఫైల్)

నిజామాబాద్ క్రైం: జిల్లాకేంద్రంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గురువారం రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం చెం దాడు. కళాశాలకు వెళ్లేందుకు బస్సులో ఎక్కిన విద్యార్థి ప్రమాదవశాత్తు జారీ బస్సు కింద పడి దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్‌కు చెందిన తోకల మదన్ కుమార్ (22) ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్‌లో గల క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. రోజు మాదిరిగానే గురువారం ఉదయం 9గంటల సమయంలో కళాశాలకు వెళ్లేందుకు ఇంట్లోంచి బయలుదేరి కంఠేశ్వర్ బస్టాప్ వద్దకు చేరుకున్నాడు. నిజామాబాద్ నుంచి మెట్‌పల్లికి వెళ్తున్న ఆర్మూర్ డిపోకు చెందిన ఆర్టీసీ హైర్ బస్సు అక్కడకు రావడంతో అందులో ఎక్కాడు. బస్సులో ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో ఆ యువకుడు డోర్ వద్ద నిలబడి ఉన్నాడు. బస్సు ముందుకు కదలడంతో అదుపుతప్పి కిందపడి పోయాడు. బస్సు వెనకాల చక్రం విద్యార్థి తలపై నుంచి వెళ్లడంతో తలపగిలి అక్కడికక్కడే చనిపోయాడు. ఏసీపీ ఎం. సుదర్శన్, నగర సీఐ అల్లం సుభాష్ చంద్రబోస్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్ర ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బస్సు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న విద్యార్థులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకు దిగారు. ప్రతిరోజు ఎంతో మంది విద్యార్థులు జిల్లా కేంద్రం నుంచి పెర్కిట్ క్షత్రియ కళాశాలకు చదువుకునేందుకు వెళ్తున్నారని, సరిపడా బస్సు సర్వీసులు లేక పోవడంతో ఇబ్బందిగా మారిందని కంఠేశ్వర్ వద్ద రోడ్డుపై విద్యార్థులు బైఠాయించి ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పారు. మృతుడి తండ్రి తోకల దేవిదాస్ ఫిర్యాదు మేరకు మూడో టౌన్ ఎస్సై కృష్ణ బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో చిట్టీల వ్యాపారి ఆత్మహత్య

కామారెడ్డిరూరల్ : మండలంలోని క్యాసంపల్లి గ్రామ శివారులో పట్టణానికి చెందిన చిట్టీల వ్యాపారి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, దేవునిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పెద్ద బజార్‌కు చెందిన బక్కాయల సతీశ్‌కుమార్ (35) కొద్ది సంవత్సరాలుగా పట్టణంలో చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. చిట్టీలు తీసుకున్న వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం, ఇవ్వాల్సిన వారు వేధింపులు ఎక్కువగా చేయడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా కావడంతో మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పట్టణానికి సమీపంలో ఉన్న క్యాసంపల్లి గ్రామ శివారు వెంచర్ సమీపంలో రోడ్డు పక్కన కొద్ది దూరంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గమనించి దేవునిపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిసరాలను పరిశీలించగా మొబైల్‌తో పాటు సగం వరకు తాగిన బీరు ఉందని మృతుడు సోదరుడు విజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించామని , మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఎస్సై సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

వడివడిగా..



సిమెంట్ లైనింగ్ పూర్తయిన సొరంగం

నిజామాబాద్ రూరల్ : దశాబ్దాల తరబడి సాగుకు నోచుకోని లక్షల ఎకరాల బీడు భూములకు సాగునీరు అందించి, రైతులు రెండు పంటలు పుష్కలంగా పండించుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు జిల్లాలో చురుగ్గా సాగుతున్నాయి. రైతులకు సాగునీటి వెతలు తీర్చేందుకు ఈ పనులు చేపడుతున్నారు. సీఎం కేసీఆర్ దృఢ సంకల్పంతో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణ పనులకు వేల కోట్ల రూపాయలు కేటాయించిన ఫలితంగా పనులు వేగవంతంగా సాగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో మన జిల్లాలో నిజామాబాద్ రూరల్, నవీపేట్ మండలాల్లో 20వ ప్యాకేజీ కింద చేపడుతున్న వివిధ రకాల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. 20వ ప్యాకేజీ కింద పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.892 కోట్లు కేటాయించింది. ఇప్పటి వరకు చేపట్టిన వివిధ పనులకు సుమారు రూ.500 కోట్లు బిల్లుల రూపంలో ఇంజినీర్ అధికారులు చెల్లించారు. నవీపేట్ మండలంలోని బినోల గ్రామ సమీపంలో ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ (గోదావరి నీరు)ను అప్రోచ్ కాలువ ద్వారా 2.2 కిలోమీటర్ల దూరం వరకు మళ్లిస్తారు. ఇక్కడి నుంచి సొరంగం పనులు ప్రారంభించి 18 కిలోమీటర్ల దూరం మేరకు నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగపూర్ గ్రామ శివారులో నిర్మాణ పనులు చేపడుతున్న పంప్‌హౌస్ వరకు కొనసాగుతాయి. ఇప్పటి వరకు సొరంగం పనులు 15.5 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి. మిగిలిన 2.5 కిలోమీటర్ల సొరంగం పనులు మరో పది నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని కాళేశ్వరం ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ బలరాం తెలిపారు.

సొరంగానికి సిమెంట్ లైనింగ్ పనులు...

15.5 కిలోమీటర్ల దూరం వరకు సొరంగం పనులు పూర్తి కాగా, వాటికి సిమెంట్ లైనింగ్ చేపట్టే పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 10.5 కిలోమీటర్ల దూరం వరకు చేపట్టిన సొరంగానికి సిమెంట్ లైనింగ్ వేసే పనుల ప్రక్రియ పూర్తయింది.

సారంగపూర్ వద్ద పంప్‌హౌస్ నిర్మాణం...

నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగపూర్ శివారు వద్ద పంప్‌హౌస్ నిర్మాణ పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. గ్రౌండ్ లెవల్ నుంచి సుమారు 101 మీటర్ల లోతు వరకు తవ్వకాల పనులు చేపడుతున్నారు. ఇప్పటి వరకు 90 మీటర్ల లోతు వరకు పంప్‌హౌస్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. మరో రెండు నెలల్లో బ్యాలెన్సింగ్‌గా ఉన్న 11 మీటర్ల లోతు వరకు తవ్వే పనులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు.

పంప్‌హౌస్ సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు...

ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న పంప్‌హౌస్ సమీపంలో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవసరమైన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. అందుకోసం 20ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించాల్సి ఉంది.

మూడు మోటార్ల బిగింపు...

సొరంగం తవ్వకాల పనులు పూర్తయిన అనంతరం పంప్ హౌస్ వద్ద మూడు మోటార్లు బిగిస్తారు. ఒక్కో మోటారు 30మెగావాట్ల సామర్థ్యం కలిగి ఉంటుంది. ఈ మోటార్ల ద్వారానే పంప్‌హౌస్ నుంచి నీటిని లిఫ్ట్ చేసే అవకాశం ఉంటుంది. మోటార్లు బిగించే పనులు ప్రారంభిస్తే ఎనిమిది నుంచి పది నెలల పాటు సమయం పడుతుంది.

ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ లిఫ్ట్ చేయు విధానం...

బినోల వద్ద ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్‌ను 2.2 కిలోమీటర్ల దూరం వరకు అప్రోచ్ కాలువ ద్వారా తీసుకువచ్చి, అక్కడి నుంచి 18 కిలోమీటర్ల దూరం మేరకు సొరంగం ద్వారా సారంగపూర్ వద్ద నిర్మిస్తున్న పంప్‌హౌస్‌లోకి మళ్లిస్తారు. ఇక్కడి నుంచి మోటార్ల ద్వారా నీటిని లిఫ్ట్ చేసి సమీపంలోని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి మళ్లిస్తారు. తిరిగి అక్కడి నుంచి నీటిని న్యాల్‌కల్ మాసాని చెరువులోకి నీరు చేరేలా అధికారులు ప్రణాళికను రూపొందించారు. అందుకు అనుగుణంగా అవసరమైన పనులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికను తయారు చేశారు.



సారంగపూర్ వద్ద కొనసాగుతున్న పంప్‌హౌస్ నిర్మాణ పనులు

21వ ప్యాకేజీతో జిల్లా సస్యశ్యామలం...

మంచిప్ప రిజర్వాయర్ నుంచి 21వ ప్యాకేజీ కింద నిజామాబాద్ రూరల్, బాల్కొండ, మెట్‌పల్లి నియోజకవర్గాల్లోని 2లక్షల ఎకరాలకు ఓపెన్ కాలువ ద్వారా కాకుండా పైప్‌లైన్ ద్వారా సాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. ఇందుకు ప్రభుత్వం రూ. 2,248 కోట్లు కేటాయించింది. 3రకాల పైపులైన్లు వేసేందుకు కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు తగిన ప్రణాళికలు రూపొందించారు. 150 కిలోమీటర్ వరకు ఎంఎస్ పైపులైన్, 200 కిలోమీటర్ వరకు డక్టైల్ పైపులైన్లు, 6వేల కిలోమీటర్ల వరకు హెచ్‌డీ పైపులైన్‌ను వేయనున్నారు. మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం, పైపులైన్లు చేపట్టే పనుల నిర్మాణానికి రెండింటికీ త్వరలో టెండర్ కాల్‌ఫర్ చేయనున్నారు. రిజర్వాయర్, పైపులైన్ల నిర్మాణపు పనులు ప్రారంభమైన ఏడాది నుంచి రెండేళ్లలోపు పూర్తవుతాయి. మొదటి ఆరు నెలల్లో 50వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

నీటిని సరఫరా చేయు విధానం...

ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి బ్యాక్ వాటర్ నవీపేట్ మండలంలోని బినోల వరకు వస్తాయి. బినోల వద్ద టన్నెల్ ఏర్పాటు చేశారు. ఇక్కడి నుంచి నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగపూర్ గ్రామం వరకు టన్నెల్ ద్వారా నీటిని తీసుకువస్తారు. సారంగపూర్ వద్ద ఏర్పాటు చేసిన పంప్‌హౌస్‌లోకి ఆ నీటిని డంప్ చేస్తారు. అక్కడి నుంచి నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి లిఫ్ట్ చేస్తారు. ఇక్కడి నుంచి న్యాల్‌కల్ మాసాని చెరువులోకి నీటిని లిఫ్ట్ చేస్తారు. ఇక్కడి నుంచి డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లి వరకు గల నిజాంసాగర్ ప్రధాన కాలువను వెడల్పు చేస్తారు. మెంట్రాజ్‌పల్లి నుంచి జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ గ్రామం మీదుగా మెట్‌పల్లి వరకు పైపులైన్ సహాయంతో నీటిని సరఫరా చేస్తారు. ఈ ప్రాంతం గుండా లక్షా 10వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. న్యాల్‌కల్ వద్ద నిజాంసాగర్ ప్రధాన కాలువ వద్ద రెగ్యులేటర్ నిర్మించి నీటిని టన్నెల్ ద్వారా మంచిప్ప రిజర్వాయర్ సమీపంలో నిర్మించిన పంప్‌హౌస్‌లోకి విడుదల చేస్తారు. అనంతరం లిఫ్ట్ చేసి నూతనంగా నిర్మించనున్న రిజర్వాయర్‌లోకి 3.5 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేయనున్నారు. ఈ రిజర్వాయర్ నుంచి డిచ్‌పల్లి మీదుగా గడ్కోల్ వరకు పైపులైన్ సహాయంతో 90వేల ఎకరాలకు సాగునీరు అందిస్తారు.

ఓర్వలేకనే ప్రతిపక్షాల రాద్ధాంతం

టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు



విలేకరులతో మాట్లాడుతున్న దాదన్నగారి విఠల్‌రావు

వినాయక్‌నగర్: చరిత్రను తిరగరాస్తూ వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ ఇవ్వడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దాదన్నగారి విఠల్‌రావు అన్నారు.జిల్లాకేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 24గంటలు ఉచిత కరెంటు సరఫరాపై ఓర్వలేక ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో 30వేల ఉద్యోగాలను ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. లక్ష ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాంగ్రెస్, టీడీపీ 60ఏళ్ల పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా ప్రతిపక్షాలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. 12శాతం రిజర్వేషన్‌పై ఇప్పటికే సీఎం కేసీఆర్ కేంద్రానికి నివేదిక ఇచ్చారని, లేని పక్షంలో స్వయంగా జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించి సాధిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం షాదీముబారక్, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ పనులు ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీరు అందిస్తామని తెలిపారు. ఉచిత కరెంటు రైతులకు జనవరి 1 నుంచి అందుబాటులో ఉందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి విద్యాసాగర్‌రావు, జడ్పీ వైస్ చైర్‌పర్సన్ గడ్డం సుమనారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తారిఖ్ అన్సారీ, కార్పొరేటర్ విశాలినిరెడ్డి, డాక్టర్ అక్తర్, సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

నేడు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఎంఆర్ఎం

వినాయక్‌నగర్: జిల్లా కలెక్టర్‌గా నియమితులైన ఎం.రామ్మోహన్‌రావు శుక్రవారం జిల్లాకు రానున్నట్లు సమాచారం. ఈ మేరకు నూతన కలెక్టర్ బాధ్యతలు స్వీకరించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. యోగితా రాణా బదిలీ తర్వాత గత ఐదు నెలలుగా జేసీ రవీందర్‌రెడ్డి పూర్తిస్థాయి ఇన్‌చార్జి కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. కొత్త కలెక్టర్ రాకకు క్యాంపు కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాన్ని సిద్ధం చేస్తున్నారు. సీఎం కేసీఆర్, సీఎస్ ఎస్పీ సింగ్‌ను కలిసిన అనంతరం కలెక్టర్ బాధ్యతలు స్వీకరించే అవకాశాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో మత్స్యశాఖ కార్యదర్శిగా పనిచేసిన ఎంఆర్ఎం రావు 2017 ఏప్రిల్ 13న తెలంగాణకు డిప్యుటేషన్‌పై వచ్చారు. 2019 ఏప్రిల్ 12 వరకు డిప్యుటేషన్‌పై పనిచేయనున్నారు. ఆయన స్వస్థలం కరీంనగర్ జిల్లా. ఏప్రిల్ 12, 1965లో జన్మించారు. ఎంఎస్సీ అగ్రికల్చర్ చదివారు. స్టేట్ సివిల్ సర్వీస్ నుంచి ఐఏఎస్‌గా బాధ్యతలను స్వీకరించారు.

భూరికార్డుల 'ప్రక్షాళన'కు పర్యవేక్షక బృందాలు

నిజామాబాద్/నమస్తే తెలంగాణ ప్రతినిధి : ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భూరికార్డుల ప్రక్షాళన ప్రక్రియ జిల్లాలో విజయవంతంగా ముగిసింది. ఎక్కడా అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా రికార్డుల సరళీకరణను రెవెన్యూ యంత్రాంగం పకడ్బందీగా పూర్తి చేసింది. ఈ విషయంలో పలువురు ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని రెవెన్యూ బృందాలను ఏర్పాటుచేసి ప్రణాళికాబద్ధంగా గడువుకు వారం ముందే రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. నందిపేట్ తదితర మండలాల్లో అక్కడక్కడా అధికారులు చేతివాటం ప్రదర్శించారని, పహాణీల్లో పేరు నమోదు చేయించుకునేందుకు డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై అప్పుడే లోతుగా విచారణ జరిపించిన కలెక్టర్, అలాంటిదేమీ లేదని ధ్రువీకరించారు. అయినప్పటికీ జిల్లా వ్యాప్తంగా జరిగిన భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేందుకు పొరపాట్లుంటే సరిదిద్ది అక్రమాలు ఏవైనా చోటు చేసుకుంటే వాటి అంతు చూసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జిల్లాలో కలెక్టర్ సహా ఐదుగురు అధికారులతో ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ఐదుగురికి మండలాలను విభజించారు. కలెక్టర్, ఇద్దరు ఆర్డీవోలు, సబ్ కలెక్టర్, డీఆర్డీవో .. ఇలా ఐదుగురు బృందాలుగా ఏర్పడి వారి వారికి కేటాయించిన మండలాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలిస్తారు. వన్ బీ, పహాణీల నమోదు, రికార్డుల వివరాలు సరిగ్గా ఉన్నాయా లేవా? పొరపాట్లు ఏమైనా దొర్లాయా? ఉద్దేశ పూర్వకంగా అక్రమాలు చోటు చేసుకున్నాయా? అనే అంశాలపై ఈ బృందాలు లోతుగా సమీక్షించనున్నాయి. ప్రతి మండలంలో గ్రామ గ్రామానికి రాండమ్‌గా కొన్ని రికార్డులను పరిశీలించి పరిస్థితిని అంచనా వేస్తారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులను పరిగణలోకి తీసుకొని వాటిని పరిశీలిస్తారు. ఇలా ప్రతి మండలంలో ఎవరికి వారే తమకు కేటాయించిన పనిని సమర్థవంతంగా నిర్వహించి కలెక్టర్‌కు నివేదికను అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన భూ రికార్డుల ప్రక్షాళనలో జిల్లా ముందంజలో ఉంది. ఆన్‌లైన్ ప్రక్రియ, మ్యానువల్‌గా పహాణీల నమోదులో జిల్లా రెవెన్యూ బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే కలెక్టర్ ప్రత్యేకంగా వీటిపై పర్యవేక్షణ కోసం క్రాస్ చెకింగ్ చేసేందుకు బృందాలను ఏర్పాటు చేయడంతో అధికారుల్లో మరింత జవాబుదారీతనం పెరిగినట్లయింది. అక్రమాలకు తావులేకుండా వంద శాతం భూ రికార్డులన్నీ పక్కాగా ఉంచేందుకు ఈ ఐదు ప్రత్యేక బృందాల ఏర్పాటు నేపథ్యం దోహద పడుతుంది. అక్రమాలకు తావులేకుండా చేయనుంది. పారదర్శక భూ రికార్డులను నమోదు చేసి ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న ఎకరాకు 4వేల రూపాయల పథకం అమలుకు ఈ ప్రక్రియ పక్కాగా న్యాయం చేసినట్లవుతుంది.

కలెక్టర్ ఆధ్వర్యంలోని బృందం ఇందల్వాయి, మాక్లూర్, నందిపేట్, వేల్పూర్, వర్ని మండలాల్లో పరిశీలిస్తుంది. బోధన్ సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలోని బృందం బోధన్, ఎడపల్లి, రెంజల్, కోటగిరి, రుద్రూర్ మండలాల్లో , నిజామాబాద్ ఆర్డీవో ఆధ్వర్యంలోని బృందం డిచ్‌పల్లి, నిజామాబాద్ రూరల్, నార్త్, సౌత్, మోపాల్, ధర్పల్లి, ఆర్మూర్, జక్రాన్‌పల్లి మండలాల్లో భూరికార్డుల ప్రక్షాళనను పరిశీలిస్తుంది.ఆర్మూర్ ఆర్డీవో ఆధ్వర్యంలోని బృందం బాల్కొండ, కమ్మర్‌పల్లి, మోర్తాడ్, భీమ్‌గల్, ఏర్గట్ల మండలాల్లో, డీఆర్డీవో ఆధ్వర్యంలోని బృందం సిరికొండ, నవీపేట్, ముప్కాల్, మెండోరా మండలాల్లో తనిఖీలు చేపట్టనుంది.

గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి


అమృతాపూర్‌లో..


కలిగోట్‌లో..


ఖానాపూర్‌లో..

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు సర్పంచులు అన్నారు. మండలంలోని నర్సింగపూర్, సుద్దులం, మిట్టాపల్లి, అమృతాపూర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన జమ ఖర్చుల వివరాలను సభలో చదివి వినిపించారు. వ్యక్తిగత మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు యానంపల్లి సువర్ణ, సుంకం మోహన్, గాంధారి రాజు, కులాచారి నర్సింగ్‌రావు, ఎంపీటీసీలు నల్లవెల్లి లక్ష్మి, ఒడ్డెం సవిత, సాయినాథ్, గ్రామ కార్యదర్శులు లక్ష్మీనారాయణ, తేజస్విని, వెంకటేశ్వర్లు, సంతోష్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కలిగోట్, బ్రాహ్మణపల్లిలో..

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు తలారి గంగాధర్, గాండ్ల భూమిక అధ్యక్షతన గురువారం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో బ్రహ్మనందం, ఎంపీటీసీలు సునీత, మమత, కార్యదర్శులు రాజేశ్వర్, ఉప సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, నిట్ శేఖర్, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం

నిజామాబాద్ రూరల్: గడిచిన నాలుగేళ్లలో గ్రామాల్లో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతూ అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని సర్పంచులు కోర్వ గంగాధర్, భోజన్న, పెద్దులు అన్నారు. మండలంలోని ఖానాపూర్, కాలూర్, సారంగపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన గ్రామసభలకు వారు అధ్యక్షత వహించారు. కార్యదర్శులు గిరిధర్ రెడ్డి, ఉమ, ఎక్బాల్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నవాల్గొట్‌లో..

సిరికొండ: మండలంలోని చిన్న వాల్గోట్‌లో గ్రామ సభ గురువారం నిర్వహించినట్లు తహసీల్దార్ వీర్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ పరమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని గ్రామస్తులకు సూచించారు. సర్పంచి మైలారం లక్ష్మి, సొసైటీ వైస్ చైర్మన్ మైలారం గంగారెడ్డి, వీఆర్వో శామయ్య, గ్రామస్తులు మహిపాల్, లింబాద్రి పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరం

ఇందల్వాయి: గ్రామాల అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని గన్నారం సర్పంచి లావణ్య, తిర్మన్‌పల్లి సర్పంచి చాంగీబాయి అన్నారు. మండలంలోని గన్నారం, తిర్మన్‌పల్లి గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గురువారం గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్,అనుహుస్సేన్, షేక్ హుస్సేన్, కార్యదర్శులు బాల్‌రెడ్డి, కవిత, కారోబార్లు, నాయకులు దాసు అంబర్‌సింగ్, గ్రామ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కులాస్‌పూర్, మోపాల్‌లో..

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్, మోపాల్ గ్రామాల్లో సర్పంచులు జమీలా బేగం, గణపతి అధ్యక్షతన గురువారం గ్రామ సభలు నిర్వహించారు. సభల్లో వార్షిక నివేదికలను గ్రామ కార్యదర్శులు గంగాధర్, సంధ్య చదివి వినిపించారు. సభకు అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ దండు నర్సయ్య సభలో కోరారు.




చిన్నావాల్గొట్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ వీర్‌సింగ్, తిర్మన్‌పల్లి, కులాస్‌పూర్‌లో మాట్లాడుతున్న అధికారులు

పనుల ప్రారంభానికి ఉత్తర్వులు


మాట్లాడుతున్న గుత్ప కెనాల్ కమిటీ సభ్యులు

జక్రాన్‌పల్లి: మండలంలోని మునిపల్లి, లక్ష్మాపూర్ నారాయణపేట్, అర్గుల్, జక్రాన్‌పల్లి గ్రామాలకు సాగునీరు అందించే గుత్ప ఎత్తిపోతల పనులను పునఃప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రెండు నియోజకవర్గాల్లోని జక్రాన్‌పల్లి, మాక్లూర్ మండలాలల్లోని 13 గ్రామాల పరిధిలోని 32 చెరువులు, సుమారు మూడు వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గుత్ప కెనాల్ కమిటీ సభ్యులు గురువారం సమావేశం నిర్వహించి గుత్ప పనులను పున:ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన సీఎం కేసీఆర్‌కు, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుకు, పనుల ప్రారంభానికి కృషి చేసిన ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కమిటీ అధ్యక్షుడు వకీల్ గంగారెడ్డి, నర్సారెడ్డి, సాయరెడ్డి, సాయన్న, ప్రశాంత్, భూమన్న పాల్గొన్నారు.

మండల స్థాయి భజన పోటీలు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ఆలయంలో రాష్ట్ర జానపద కళాకారుల సంఘం నిజామాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో మండల స్థాయి భజన పోటీలు నిర్వహించనున్నట్లు జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌకె లింగం తెలిపారు. ఆసక్తి గల జానపద, భజన కళాకారులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


ధర్పల్లిలో..


ఇందల్వాయిలో..

ధర్పల్లి: టీఎస్ పీఆర్టీయూ నూతన క్యాలెండర్‌ను ఎంపీపీ ఇమ్మడి గోపి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఆర్టీయూ నాయకులు వారి సమస్యల సాధనతోపాటు, విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణపతినాయక్, తహసీల్దార్ ఎం.రమేశ్, ఎంఈవో అబ్బస్వామి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు నరేశ్, నాయకులు వెంకటేశ్వర్లు, సాయన్న, దత్తాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో..

ఇందల్వాయి: మండలంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవోలు అబ్బస్వామి, అశోక్ శర్మ ఉపాధ్యాయులతో కలిసి గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాల వేణు, రమేశ్ , సాయిలు, చంద్రశేఖర్, శ్రీనివాస్, కృష్ణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌ఏలపై దాడులను అరికట్టాలి


ధర్పల్లిలో..

ధర్పల్లి: వీఆర్‌ఏలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ మండల తహసీల్ కార్యాలయం ఎదుట మండల వీఆర్‌ఏలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పిట్లం మండలంలోని విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌ఏను ఇసుక మాఫియా ట్రాక్టర్‌తో దాడి చేసి దారుణంగా చంపడం బాధాకరమని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.

ఇందల్వాయిలో..

ఇందల్వాయి: పిట్లం మండలంలో వీఆర్‌ఏను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల వీఆర్‌ఏ సంఘం అధ్యక్షుడు చెక్ పవర్ సాయిలు కోరారు.అనంతరం తహసీల్దార్ సుధాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వీఆర్‌ఏలు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


సమావేశంలో మాట్లాడుతున్న వీజీగౌడ్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అసెంబ్లీ బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ వి.గంగాధర్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గ టీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి టి.మహేందర్‌రెడ్డి హాజరయ్యారు. 2019లో నిర్వహించే సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని వీజీ గౌడ్ సూచించారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి


విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే విజయాన్ని సాధించవచ్చని శ్రీకావ్య విద్యా విశయక వ్యవస్థాపకుడు మధుసూదనరావు అన్నారు. మండలంలోని సుద్దపల్లి, సుద్దులం గ్రామాల్లో ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రతి సంవత్సరం తమ సమైక్య తరపున రెండువేల మంది పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను జిల్లా పరిషత్, ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంజీవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవి, వసంత్‌జీ, సుజాత, సభ్యులు ప్రకాశ్, ప్రవీణ్, రాజేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు జరగాలి


మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్

సిరికొండ: ప్రభుత్వ దవాఖానల్లోనే గర్భిణులు ప్రసవం చేసుకునేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ అన్నారు. మండంల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ దవాఖానలో ప్రసవాలు జరిగేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం టీబీ పరీక్ష పై సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో అనంత్ రావు, సిబ్బంది రమేశ్, సురేందర్, సూపర్‌వైజర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌కు సన్మానం

ఇందల్వాయి: మండలంలోని ఇందల్వాయి సింగిల్ విండో చెర్మన్ మొచ్చ గోపాల్‌ను ఇందల్వాయి, డిచ్‌పల్లి మండలాల ఫొటో గ్రాఫర్ల సంఘం సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షుడు మేర నర్సయ్య, రాజేందర్, నరేశ్, నారాయణ పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

పశుసంవర్ధక శాఖ జేడీఏ ప్రభాకర్


నవీపేటలో గొర్రెపిల్లలను పరిశీలిస్తున్న పశు సంవర్ధకశాఖ జిల్లా వైద్యాధికారి ప్రభాకర్

నవీపేట : రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెల యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా వైద్యాధికారి ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రంలోని పశు వైద్యాశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో పంపిణీ చేసిన గొర్రెలకు సంబంధించిన రికార్డులు పరిశీలించి మాట్లాడారు. ఈ నెల 8న నవీపేట మండలంలో పర్యటించి గొర్రెల యూనిట్లపై ఆరా తీయనున్నట్లు తెలిపారు. మండల పశువైద్యాధికారి రతన్, యాదవ సంఘం మండల అధ్యక్షుడు నర్సింలుసు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ ఏడీ బాలిక్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధి నిర్మూలనలో దేశంలోనే నంబర్‌వన్...

రెంజల్ : పశువులకు వ్యాధి సోకకుండా చర్యలు తీసుకోవడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్ అన్నారు. మండలంలోని బోర్గాం గ్రామంలో గురువారం చేపట్టిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16వ విడతగా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం డిసెంబర్ 2017 నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

రాష్ట్ర సరిహద్దుల వద్ద తనిఖీ కేంద్రాలు ఏర్పాటు ...

మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలైన సాలూర, పోతంగల్, కందకుర్తి, యంచ గ్రామాల వద్ద తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వ్యాధి సోకిన పశువులను ఈ గ్రామాల మీదుగా తీసుకొచ్చి సంతలో విక్రయిస్తున్నారని, ఇక్కడి పశువులకు కూడా వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి గొజ్జ రమేశ్, ఏడీపీ బాలిక్ అహ్మద్, జేఈవో శశిరేఖ, సిబ్బంది సమియొద్దీన్, ఆరోగ్యమిత్ర యశ్వంత్, సాయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానల్లో కాన్పులు జరిగేలా చూడాలి


రికార్డులు పరిశీలిస్తున్న డాక్టర్ అంబిక

బోధన్ రూరల్ : ప్రభుత్వ దవాఖానల్లోనే కాన్పులు జరిగేలా చూడాలని బోధన్ మండల వైద్యాధికారి డాక్టర్ అంబిక అన్నారు. బోధన్ మండలంలోని సాలూర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, సబ్‌సెంటర్ల ఏఎన్‌ఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు అందజేస్తున్న పథకాలను గ్రామాల్లో వివరించాలన్నారు. సర్కారు దవాఖానల్లో ప్రసవాలు చేయించుకునేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కరిపే రవీందర్, కిరణ్, శ్రీనివాస్, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

వర్ని: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 3 ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో బుధవారం రాత్రి పట్టుకున్నట్లు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లను మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయానికి తరలించారు. మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హరిబాబు హెచ్చరించారు.

ఘనంగా శివాలయ వార్షికోత్సవం

కోటగిరి : మండలంలోని కొడిచెర్ల గ్రామంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మ శివాలయం 5వ వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొడిచెర్ల గ్రామస్తులు నాగయ్య, శరత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద జాతర నిర్వహించారు. సర్పంచి ఈశ్వంత్, ఎంపీటీసీ చంద్రకళ, మల్లేశ్, నగేశ్, ప్రకాశ్ పటేల్, బీర్లబాబు గౌండ, దండే నగేశ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు


విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

బోధన్ రూరల్ : బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ కరిపే రవీందర్ మాట్లాడుతూ టైటానిస్ వ్యాధి రాకుండా ఉండేందుకు టీకాలు వేసి మందులు ఇచ్చామన్నారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పలాధర్‌రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా పనిచేయాలి

ఎడపల్లి: మండలంలోని అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని ఎడపల్లి ఎంపీపీ రజితాయాదవ్ అన్నారు. మండల కేంద్రంలో మార్పు కార్యక్రమంపై వైద్య, ఐసీడీఎస్ సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఐసీడీఎస్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కల్యాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆనందిని, ఎస్‌హెచ్‌వో రాములు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు


దూపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

రెంజల్ : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తోందని సర్పంచులు పోతరాజు గంగామణి, జావిదొద్దీన్ అన్నారు. మండలంలోని దూపల్లి, సాటాపూర్ గ్రామాల్లో సర్పంచుల అధ్యక్షతన గురువారం గ్రామసభలు నిర్వహించారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శులు యాదగిరి, రఘురాం, అంగన్‌వాడీ, ఆరోగ్య, పలుశాఖలకు చెందిన సిబ్బంది, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్‌లో...

కోటగిరి : మండలంలోని పలు గ్రామాల్లో వారం రోజుల నుంచి భూ రికార్డుల ప్రక్షాళనపై గ్రామసభలు కొనసాగుతున్నాయని ఇన్‌చార్జి తహసీల్దార్ విఠల్ తెలిపారు. మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం గ్రామసభ ఏర్పాటు చేసి మూడు నెలల పాటు చేపట్టిన రెవెన్యూ రికార్డులను సరిచేసి చదివి వినిపించారు. రైతులకు 1బీ ప్రతాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి రెడ్డి నాయక్, వీఆర్వో సాయిలు, రైతులు పాల్గొన్నారు.

తగిలేపల్లిలో...

వర్ని : మండలంలోని తగిలేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీకి సంబంధించిన ఆదాయ వ్యయాలపై, గ్రామంలో జరిగిన, జరగాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. ఇటీవల ప్రమాదానికి గురై మృతి చెందిన రుద్రూర్ రైతు సమన్వయ కర్త ఐ.సాయిలు ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామసభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. సర్పంచి కీరిబాయి, ఉపసర్పంచి వెంకన్న, గోపి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలుగులోనే సంతకాలు పెట్టాలి


పాఠశాలలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో నరేశ్‌కుమార్

కోటగిరి : ఇక నుంచి పాఠశాలల్లోని హాజరుపట్టికలో తెలుగులోనే సంతకాలు పెట్టాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంఈవో నరేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని కొడిచెర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. ఇంగ్లిష్ మీడియం విద్యార్థులపై, చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌కు సూచించారు. పాఠశాల ఆవరణలో పెంచిన చెట్లను చూసి హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు.

దళిత సంఘాల ఆందోళన

మహారాష్ట్రలో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ...


సాలూరలో రాస్తారోకో చేస్తున్న దళిత సంఘాల నాయకులు

బోధన్ రూరల్ : మహారాష్ట్రలోని భీమా – కోరేగావ్‌లో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ బోధన్ మండలంలోని సాలూర గ్రామం వద్ద బోధన్ –నాందేడ్ అంతర్ రాష్ట్ర రహదారిపై దళిత సంఘాల నాయకులు గురువారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్రలో దళిత సంఘాల నాయకులపై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాస్తారోకో విరమింపజేశారు. సంజీవ్, తేజ, పాండు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో...

కోటగిరి : మహారాష్ట్రలోని భీమా – కోరేగావ్‌లో జరిగిన అల్లర్లలో దళిత యువకుడు మృతి చెందాడని, ఇందుకు కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నాయకులు పోచిరాం, బేగరిరాములు, పుప్పాల సైదయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో చేశారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో దళిత నాయకులు సాయిలు, లాలయ్య, పోశెట్టి, గంగాధర్, శ్రీకాంత్, ప్రకాశ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో...

శక్కర్‌నగర్ : మహారాష్ట్రలోని భీమా– కోరేగావ్‌లో జరిగిన సంఘటనను నిరసిస్తూ బోధన్ పట్టణంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం రాస్తారోకో నిర్వహించారు. బోధన్ పట్టణంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరాస్తాలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్ దిష్టిబొమ్మను దహనం చేశారు. దళిత సంఘం అధ్యక్షుడు సంజీవ్, నాయకులు సింగడి పాండు, మొగులయ్య, లాలయ్య, ఆర్.లక్ష్మణ్, సాయిలు, లక్ష్మణ్, కోటేశ్వర్‌రావు, శంకర్, దిలీప్, దశరథ్, డి.రాంచందర్, బాబూరావు, గంగారాం, అశోక్, లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ ఉదయ్ గంగామణి, గణేశ్, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిలకు మహర్దశ



నందిపేట మండలం వెల్మల్‌లోని చర్చి

- 49 చర్చిల అభివృద్ధి పనులకు రూ.కోటి
- నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆర్మూర్ పట్టణ, మండల, మాక్లూర్, నందిపేట్ మండలాల్లోని పలు చర్చిలకు మహర్దశ పట్టనుంది. గత ప్రభుత్వాల హయాంలో క్రైస్తవుల అభ్యున్నతిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. కానీ స్వరాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ క్రైస్తవుల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు 150 పైగా క్రైస్తవ ప్రార్థన మందిరాలు ఉన్నాయి. అన్ని పాస్టర్ల అసోసియేషన్ సభ్యులు చర్చిల్లో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. దీంతో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలోని చర్చిల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి విన్నవించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నుంచి నియోజకవర్గంలోని పలు చర్చిలకు రూ. కోటి నిధులను విడుదల చేస్తూ గురువారం జీవో జారీ అయ్యింది.

పెండింగ్ పనులకు మోక్షం

నియోజకవర్గంలోని 49 చర్చిలకు రూ. కోటి నిధులను మంజూరు చేస్తూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం జీవోను విడుదల చేయడంతో పెండింగ్ పనులకు మోక్షం కలిగింది. చర్చిలకు మంజూరైన నిధులతో ఆయా చర్చిల్లోని ప్రహారిలను, మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టనున్నారు.

నిధుల విడుదలపై పాస్టర్స్ అసోసియేషన్ సభ్యుల హర్షం

ఆర్మూర్ నియోజకవర్గంలోని చర్చిల అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయడంపై పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. చర్చిలకు నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్, ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డిలకు ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలిపారు. నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సునీల్, ప్రభాకర్, ఆనంద్‌పాల్, యేసుదాసు, ప్రభుదాస్, హనోక్, మత్తాయి, సుధాకర్, సీహెచ్. విద్యాసాగర్, బబ్లూ తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు భగవద్గీత శ్లోకాల పోటీలు

నందిపేట్ రూరల్ : బాలాజీ సత్సంగం 10 వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు మూడు నెలలుగా కొనసాగుతున్న భగవద్గీత శ్లోకాల పోటీలు చివరి దశకు చేరుకున్నాయి.

పోటీల్లో ఫైనల్‌కు చేరిన విద్యార్థులకు నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలోని వేంకటేశ్వర ఆలయ ఆవరణలో శుక్రవారం ఫైనల్స్ నిర్వహించనున్నట్లు బాలాజీ సత్సంగం వ్యవస్థాపకుడు వెల్మల్ కృష్ణకుమార్ తెలిపారు. కార్యక్రమానికి వెల్మల్ గ్రామంలోని ప్రజాప్రతినిధులతో పాటు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఆధ్యాత్మికవేత్తలు హాజరవుతారని చెప్పారు.

ఎరువుల దుకాణం తనిఖీ

నందిపేట్ : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో తనిఖీ చేపట్టారు. లైసెన్స్ పత్రాలు, స్టాక్ రిజిస్టర్లు, పర్మిట్లు తదితర రికార్డులను పరిశీలించారు. లైసెన్స్ రెన్యూవల్ గడువులోగా చేయించుకోవాలని సూచించారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న మత్స్యకారులు



ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్, నమస్తే తెలంగాణ : మత్స్యకారుల అభ్యున్నతికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్ మండలం గగ్గుపల్లి గ్రామానికి చెందిన మత్స్యకార సంఘ సభ్యులు గురువారం హైదరాబాద్ వెళ్లి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. గగ్గుపల్లిలో మత్స్యకార సంఘ భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇటీవల నియోజకవర్గంలో పలు మత్స్యకార సంఘ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గగ్గుపల్లి మత్స్యకార సంఘ భవనం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని గంగపుత్ర సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు బట్టు నరేందర్, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు యామాద్రి భాస్కర్, గగ్గుపల్లి సంఘ అధ్యక్షుడు డి. గంగాధర్, సభ్యులు కిషన్, గంగాధర్, నడిపి గంగాధర్, పెద్ద రాజన్న, రాజు, చిన్న గంగాధర్, రాజేశ్వర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దేగాంవాసికి రూ. 5లక్షల ఎల్‌వోసీ అందజేసిన ఎమ్మెల్యే

ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లో దేగాం వాసి శ్రీనివాస్‌కు రూ. 5లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు. శ్రీనివాస్ తల్లి నర్సుబాయికి చికిత్స నిమిత్తం రూ. 5లక్షల ఎల్‌వోసీని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి నిరుపేదకు మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటీ వరకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా, ఎల్‌వోసీలతో సుమారు 2000 మంది వరకు వైద్యసేవలను అందించామన్నారు.

కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేగాం ఇట్టెడి లింగారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, నర్సయ్య, దేగాం శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న దాదన్నగారి విఠల్‌రావు

మాక్లూర్ : మండలంలోని గొట్టుముక్కల, మాక్లూర్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ముథోల్, నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి దాదన్నగారి విఠల్‌రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గొట్టుముక్కలలో సర్పంచి పుట్టలక్ష్మి కూతురు ప్రమాదవశాత్తు చనిపోగా, మాక్లూర్‌కు చెందిన టీఆర్‌ఎస్ నాయకుడు రామ లింగాగౌడ్, టీఆర్‌ఎస్ నాయకుడు బిగాల విఠల్ తల్లి అనారోగ్యంతో చనిపోయారు. వారి కుటుంబసభ్యులను గురువారం పరామర్శించారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు పుల్లయ్యగారి విఠల్‌రావు, టీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు తిర్మల్ నర్సాగౌడ్, ఎంపీటీసీ అలె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో అన్ని రంగాల్లో రాణింపు



మాట్లాడుతున్న రాజేందర్

ఆర్మూర్ రూరల్ : యోగా, ధ్యానంతో శరీరాన్ని, మనసును అదుపులో ఉంచు కొని అన్ని రంగాల్లో విజయం సాధించవచ్చని యోగా గురువు రాజేందర్ అన్నారు. మండలంలోని మంథని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ యోగా ద్వారా జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని, దీర్ఘకాలిక వ్యాధులు సైతం నయమవుతాయని అన్నారు. అనంతరం విద్యార్థులతో పలు ఆసనాలను వేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామలబాయి, యోగా శిక్షకురాలు సుమతి, ఉపాధ్యాయులు భుమేశ్వర్, మల్కన్న, నాగరాజు, శివదాసు, మల్లేశ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణలో పురుషులదే కీలక పాత్ర

ఆర్మూర్ రూరల్ : కుటుంబ నియంత్రణలో పురుషులదే కీలక పాత్ర అని జిల్లా ఆరోగ్య బోధకుడు ఘనపురం వెంకటేశ్వర్లు అన్నారు. వేసక్టమి పక్షోత్సవాల్లో భాగంగా దేగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న ఆర్మూర్ సామాజిక దవాఖానలో వేసక్టమి ఆపరేషన్లు నిర్వహిస్తున్నందున ఆరోగ్య సిబ్బంది పురుషులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో నాగరాజ్, ఆరోగ్య పర్యవేక్షకుడు శంకర్, నారాయణ, విక్టోరియా, పద్మలత, ఆరోగ్య కార్యకర్తలు మోహన్, జగదీశ్, జీవన్, ఎస్తేర్, సుమతి, నాగమణి, సుల్తాన, జమున తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఘనపురం వెంకటేశ్వర్లు

7న వధూవరుల పరిచయ వేదిక



మాట్లాడుతున్న పద్మశాలీ సంఘం ప్రతినిధులు

ఆర్మూర్ టౌన్ : జిల్లా కేంద్రంలోని పులాంగ్ సమీపంలో ఉన్న విజయలక్ష్మి గార్డెన్‌లో ఈ నెల 7న ఆదివారం పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ఆర్మూర్ పట్టణ, మండల పద్మశాలీ సంఘం అధ్యక్షులు కొక్కుల రమాకాంత్, మానేటి లింబాద్రి, ఎంపీపీ పోతునర్సయ్య తెలిపారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరిచయ వేదిక కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 7న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరిచయ వేదిక జరుగుతుందని పెళ్ళీడు వయస్సున్న యువతీ యువకులు పరిచయ వేదికకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్ గుద్దేటి రమేశ్, నవనాథ్ సత్యనారాయణ, బండిరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామసభలు



దత్తాపూర్ గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచి లలిత

నందిపేట్ రూరల్ : మండలంలోని నూత్‌పల్లి, దత్తాపూర్, సిద్దాపూర్ గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు కొనసాగాయి. ఆయా గ్రామాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులను గ్రామసభల్లో నిర్ణయించారు. గ్రామసభల్లో తీర్మానించిన ప్రకారంగా పనులు చేపట్టే బాధ్యత సర్పంచులదేనని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దత్తాపూర్ సర్పంచి ముత్యం లలిత, ఆయా గ్రామాల సర్పంచులు, టీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మాక్లూర్‌లో..

మాక్లూర్ : మండలంలోని అమ్రాద్, ఒడ్యాట్‌పల్లి, కొత్తపల్లి, గుత్ప తదితర గ్రామాల్లో గురువారం సర్పంచుల అధ్యక్షతన కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా 3 నెలలకోసారి జరిగే సమావేశంలో ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డీ సురేందర్ మాట్లాడుతూ ప్రజలు ఇంటి పన్నులు,కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు కీకాయి జలందర్, రత్నమాల, దొడ్లె లక్ష్మి, బడుగు గీత, కార్యదర్శులు రామకృష్ణ, అయ్యూం, ఉప సర్పంచులు అరుణ్, బుచ్చన్న, కారోబార్లు, అంగన్‌వాడీ, ఐకేపీ, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్కొండ

ntnews.com ntnizamabad.com

సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని చౌట్‌పల్లి గ్రామస్తులు, రైతులు, టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. గ్రామంలో రూ.1.29 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎంపీపీ మలావత్ కౌసల్య, జడ్పీటీసీ దాసరి లక్ష్మి, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ యాదవ్, మండల అధ్యక్షుడు లుక్క గంగాధర్ మాట్లాడుతూ మండలంలో ప్రజల ఆకాంక్షలను, రైతుల అవసరాలను గుర్తించి అనతి కాలంలోనే విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయిస్తున్న ఘనత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిదే అన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో సర్పంచి అల్లకొండ రాజన్న, ఎంపీటీసీ అల్లకొండ సాయన్న, వీడీసీ అధ్యక్షుడు నర్సయ్య, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్ సూర స్వామి, నాయకులు ఏశాల నర్సయ్య, బట్టు అశోక్, కొమ్ముల శ్రీను, శంకర్, గడ్డం రాజేశ్వర్, మట్టెల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

బీమా పథకాలను వినియోగించుకోవాలి



మాట్లాడుతున్న ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ మూర్తి

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : బ్యాంకులు అందించే బీమా పథకాలను వినియోగించుకోవాలని ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ మూర్తి అన్నారు. మండలంలోని చౌట్‌పల్లిలో ఎస్‌బీఐ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక వివేక ఆచరణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేనేజర్ మూర్తి మాట్లాడుతూ జన్‌ధన్ ఖాతాలు అందరూ కలిగి ఉండాలని సూచించారు. జన్‌ధన్ ఖాతాల ద్వారా అందే బీమా, పథకాలతో పాటు మరెన్నో సల్ప ప్రీమియంతో అధిక ఇన్సూరెన్సు అందే పథకాలు ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ప్రకాశ్, సెర్ప్ సీసీ న్యాయమూర్తి తదితరులు పాల్గొన్నారు.


వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు, రైతులు

బాల్కొండ : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని వరి పంటలను గురువారం వ్యవసాయాధికారి మహేందర్‌రెడ్డి రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పంట సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి గంగారాం, గ్రామ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్యులు

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని ఉప్లూర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా కమ్మర్‌పల్లి ప్రభుత్వ దవాఖాన ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కె డాక్టర్ ప్రత్యూష రాణి 71 మంది విద్యార్థులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు మీనాక్షి, ఏఎన్ఎం భారతి, ప్రధానోపాధ్యాయుడు పి.విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పి.శివానంద్, ఎ.రజిత, తబుస్సుమ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రైతులతో ముఖాముఖి

ఏర్గట్ల : ఆర్మూర్‌లో ఈ నెల 6న నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమానికి రైతులు తరలిరావాలని కిసాన్ ఖేత్ నాయకులు అన్వేశ్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరి , పసుపు పంటలకు మద్దతు ధర కోరేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజారాం యాదవ్, మండల అధ్యక్షుడు దేవారెడ్డి పాల్గొన్నారు.

పేదలను ఆదుకుంటున్న సీఎంఆర్ఎఫ్

మోర్తాడ్ : అనారోగ్యాలపాలైన పేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా అన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో గురువారం రూ.75వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఇదే గ్రామానికి చెందిన సోమపెద్ద గంగారాంకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి వచ్చేలా చూస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో కల్లెం అశోక్, చిన్నారెడ్డి, రామకృష్ణ, రాజేశ్వర్, లచ్చల గంగారెడ్డి, గోపిడి గంగారెడ్డి, ప్రభుదాస్, అజారుద్దీన్, దేవరాం, రవి, రమేశ్, అశోక్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

ప్రభుత్వ దవాఖానపై విశ్వాసం పెంచాలి

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : ప్రభుత్వ దవాఖానపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు నిత్యం కృషి చేయాలని ఎంపీపీ మలావత్ కౌసల్య అన్నారు. మండల కేంద్రమైన కమ్మర్‌పల్లి ప్రభుత్వ దవాఖాన సలహా సంఘ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ దవాఖానలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. దవాఖాన అభివృద్ధి, అందిస్తున్న సేవలు, వసతులు, చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాల పై చర్చించారు. సమావేశంలో దవాఖాన వైద్యులు సౌజన్య, స్వామి, సీహెచ్‌వో దేవన్న, హెల్త్ సూపర్‌వైజర్లు సత్య నారాయణ, శామల తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కౌసల్య

పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలి



ఏర్గట్లలో మాట్లాడుతున్న సర్పంచి తుమ్మల మార్త

భీమ్‌గల్‌లో...

భీమ్‌గల్ : భీమ్‌గల్ గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం సర్పంచి రవినాయక్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన పనులను చర్చించారు. గత ఏడాదికి సంబంధించిన జమాఖర్చుల వివరాలను కార్యదర్శి నర్సయ్య చదివి వినిపించారు. కార్యక్రమం లో ఉపసర్పంచి మల్లెల లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ గంగాధర్, వార్డు సభ్యులు గంగయ్య, మూత లింబాద్రి, బో యి బాగిర్థ, గంగామణి, చెక్కల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల : మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామ పంచాయతీలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి తుమ్మల మార్త మాట్లాడుతూ 14 ఫైనాన్స్ నిధుల వినియోగం వివరాలను వెల్లడించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజపూర్ణానందం, ఎస్సీ సెల్ మండల అ ధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి కేశవనథ్, కారోబార్ సాయిరాం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న సర్పంచి రవినాయక్

8న మండల సర్వసభ్య సమావేశం

భీమ్‌గల్ : మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 8న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లింగంనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ కొండగోదావరి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు సర్పంచులు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ఆరట్టు

బాల్కొండ : మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం ఆధ్వర్యంలో గురువారం ఆరట్టు ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆలయ మూల విరాట్ మూర్తిని అయ్యప్ప భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.

కార్యక్రమంలో గురు స్వాము లు మారుతీ జ్యోషి, గణేశ్ జ్యోషి, ధర్మపురి స్వామి, బల రాంసింగ్, నరేందర్, సర్పంచి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

భీమ్‌గల్ : మండల కేంద్రంలో యువజన నాయకుడు నాగేంద్ర జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం నాగేంద్ర యువసేన అధ్యక్షుడు శ్రీరాంరవి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సుమారు 77 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రూపక్, శ్యాం, వంశీ, కన్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

జాన్కంపేట్‌లో శ్రమదానం

వేల్పూర్ : మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శుక్రవారం మాల సంఘం శ్మశనవాటికలో శ్రమదానం నిర్వహించారు. శ్మశన వాటికలో పేరుకపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో మాల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో

మెండోరా : మండలంలోని పోచంపాడ్ వద్ద జాతీయ రహదారి 44 పై గురువారం సోన్‌పేట్, పోచంపాడ్ గ్రామస్తులు అంగడిని తరలించ వద్దని రాస్తారోకో చేశారు. పోచంపాడ్ గ్రామంలో 65 సంవత్సరాల నుండి అంగడిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దూదిగాం గ్రామస్తులు అంగడిని తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో ఎస్సై రాఘవేందర్ ఘటనా స్థలానికి చేరుకొని నిరసనకారులను సముదాయించారు. కార్యక్రమంలో కె.రమేశ్, సాగర్‌గౌడ్, జీవన్, చిన్న మహేశ్, గంగాధర్, మల్లేశ్, కొడముంజ రాజు, నాగరాజు, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు పేట్‌సంగెం విద్యార్థిని

గాంధారి : మండలంలోని పేట్‌సంగెం గ్రామానికి చెందిన కూచీ సౌమ్య అనే విద్యార్థిని జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పేట్‌సంగెం ప్రభుత్వ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. సౌమ్య కామరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఇటీవల ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో సౌమ్య ప్రతిభ కనబర్చడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఈ నెల 8న జరుగనున్న జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున సౌమ్య పాల్గొన్ననుట్లు తెలిపారు. సౌమ్యను గ్రామస్తులు అభినందించారు.



సౌమ్య

స్టేడియం కోసం నిధులిచ్చేందుకు సిద్ధమే



మాట్లాడుతున్న నిజామాబాద్ అర్బన ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా



విజేతగా నిల్చిన మేడ్చల్ జట్టుతో బిగాల, వివేకానంద్ తదితరులు

- ఇందూరు యువతను క్రీడల్లో మరింత ప్రోత్సహిస్తాం
- ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా

నిజామాబాద్ స్పోర్ట్స్ : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం 25 లక్షల రూపాయలు కేటాయించాలని హెచ్‌సీఏ అధ్యక్షుడు వివేక్ ప్రతిపాదించాడని అందుకు రెట్టింపు నిధులను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా హామీ ఇచ్చారు. నిజామాబాద్‌లోని నాగారంలో ఉన్న రాజారాం స్టేడియంలో స్వర్గీయ జి.వెంకటస్వామి స్మారక తెలంగాణ టీ -20 క్రికెట్‌లీగ్ టోర్నీలో భాగంగా గురువారం మేడ్చల్, నిజామాబాద్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ టోర్నీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.

నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు, క్రీడాపోషకుడు రాజేందర్ రెడ్డి మైదానం ఏర్పాటు చేయాలని పలుమార్లు ప్రతిపాదించారని గుర్తుచేశారు. ఇందూరు యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు గూపన్‌పల్లి శివారులో ఆరు ఎకరాల స్థలం ఉందనే విషయం ఇప్పుడే తెలిసిందన్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం స్థానిక ప్రజాప్రతినిధులు, నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు మైదానం ఏర్పాటుకు కావాల్సిన నివేదికను ప్రతిపాదించాలని కోరారు. అనంతరం మ్యాచ్‌లో గెలిచిన మేడ్చల్ జట్టును అభినందించారు. అద్భుతంగా ఆడి జట్టు గెలుపునకు కృషి చేసిన పి. కనిష్క్ నాయుడుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అందజేశారు.

త్వరలో క్రికెట్ స్టేడియం...

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల ఆకాంక్ష మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో త్వరలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేస్తామని మాజీ పార్లమెంటు సభ్యుడు, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వివేకానంద్ అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకులను నియమించి అన్ని సౌకర్యాలతో అకాడమీని ఏర్పాటు చేస్తామన్నారు. తన తండ్రి వెంటకస్వామి స్మారకార్థం నిర్వహించిన ఈ టోర్నీకి 32 జిల్లాల నుంచి ఎంపిక ప్రకియ జరిగిందన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆడిన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం, నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత సైతం క్రీడాకారులను ఎంతో ప్రోత్సహిస్తున్నారన్నారు. వరంగల్ జిల్లాలో ఉన్న 125/100 మీటర్ల విస్తీర్ణం మాదిరిగా ఉంటే అనుకూలంగా ఉంటుందని... ఇక్కడ సైతం అదే విస్తీర్ణంలో స్టేడియం నిర్మాణం త్వరలో చేపట్టే అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి. చంద్రసేన్ రెడ్డి, ఎం. వెంకట్ రెడ్డి, టోర్నీ డైరెక్టర్ ఆగమ్‌రావు, శ్రీధర్, కె. శ్రీనివాస్ రావు, సురేశ్‌బాబు, పారస్, శైలవర్ధన్, టీఆర్ఎస్ నాయకులు వి. సత్యప్రకాశ్, సుజిత్‌సింగ్ ఠాకూర్, ఎనుగందుల మురళి, రాజేంద్రప్రసాద్, బొబ్బిలి మురళి తదితరులు పాల్గొన్నారు.

3 వికెట్ల తేడాతో మేడ్చల్ జట్టు విజయం..

టాస్ గెలిచిన మేడ్చల్ జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకుంది. బ్యాటింగ్ ప్రారంభించిన నిజామాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. సూరజ్ నాయక్ 27 పరుగులు, సాథ్యకి 30 పరుగులు చేశారు. మేడ్చల్ జట్టు బౌలర్లు అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శించి పి. కనిష్క్ నాయుడు 3, విజయేందర్ సింగ్ 3, దినేశ్‌కుమార్, సూర్యతేజ చెరొక్క వికెట్‌ను పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన మేడ్చల్ జట్టు 19.3 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 138 పరుగులు చేసి 3 వికెట్లతో విజయం సాధించింది. నిజామాబాద్ జట్టు బౌలర్లు లలిత్‌రెడ్డి 2, మాజిద్ 2, హరీశ్, వాజిదుద్దీన్, సూరజ్ నాయక్ చెరొక్క వికెట్‌ను పడగొట్టారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నుంచి బాణావత్ శ్రీనివాస్ నాయక్, మహ్మద్ అజీజ్ అంపైర్లుగా, కృష్ణారెడ్డి స్కోరర్‌గా వ్యవహరించారు.

ఎక్సైజ్ సిబ్బందికి రాష్ట్రస్థాయి పురస్కారాలు

ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేత

నిజామాబాద్ క్రైం : నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాలకు చెందిన ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ సిబ్బందికి రాష్ట్రస్థాయి పురస్కారాలు లభించాయి. విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనభర్చిన సిబ్బందిని ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా ప్రశాంస పత్రాలు అందుకున్నారు. గుడుంబా నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసిన ఏడుగురు సిబ్బందికి హైదరాబాద్‌లోని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో గురువారం మెమోంటోలు అందజేసి సత్కరించారు. పురస్కారాలు అందుకున్న వారిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ సాదిక్ అలీ, ఇన్‌స్పెక్టర్ జె.మధుబాబు, మోర్తాడ్ ఎస్‌హెచ్‌వో పటేల్ బానోత్, కామారెడ్డి ఎస్‌హెచ్‌వో డి.నాగరాజు, నిజామాబాద్ కానిస్టేబుళ్లు కె.ధర్మేందర్, ఆర్.కవిత, ఎల్లారెడ్డి ఎస్‌హెచ్‌వో కె.అవినాశ్ ఉన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ అకున్ సబర్వాల్ మాట్లాడుతూ డిప్యూటీ కమిషనర్ స్థాయి నుంచి కానిస్టేబుల్ వరకు సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో పనిచేసి వందశాతం గుడుంబా నియంత్రణ చేశారని అన్నారు. ఇదే ఉత్సాహంతో పనిచేయాలని సూచించారు. నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవికాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్‌ను కూడా అభినందించారు.



ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్న ఉభయ జిల్లాల ఎక్సైజ్ సిబ్బంది

సమాచార హక్కు క్యాలెండర్ ఆవిష్కరణ

కలెక్టరేట్ : సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను నగరంలోని కలెక్టరేట్‌లో ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకత, జవాబుదారీ తనం, అవినీతి రహిత సమాజ స్థాపన కోసం ఏర్పడిన ఈ మహత్తర చట్టం గురించి ప్రభుత్వ అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ. సలీం, జిల్లా అధ్యక్షుడు లింగం, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు, మహ్మద్, ఎస్.కె. మసూద్, రామకృష్ణ, సాయిరాం, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ కలెక్టరేట్‌లో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి

7వ బెటాలియన్‌లో....


డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్‌లో సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటీ రూపొందించిన క్యాలెండర్‌ను కమాండెంట్ ఎన్.వి. సాంబయ్య గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ పి. రాజీవ్‌కుమార్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ. సలీం, సభ్యులు బి. లింగం, బి.జీవన్, పి. శ్యాంరావు, షేక్ మసూద్, ఎండి. హజార్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

NEET MODEL PAPER

For Feedback... vijetha.nt@gmail.com

విజేత

Nakrekanti Seenaiah
Senior Lecturer
Expert in Neet
Hyderabad



Continue From Dec 30th (2017)

24) **(A):** Chloroplast, mitochondria and peroxisomes are not considered as a part of the endomembrane system
(R): Function of chloroplast , mitochondria and peroxisomes are not coordinated with ER, golgi complex , lysosomes and vacuoles
1) If both A & R are true and R is the correct explanation of the A
2) If both A & R are true but R is not the correct explanation of the A
3) If A is true , but R is false
4) If both A & R are false

25) Read the following statements and find out the incorrect statement
1) Palmitic acid is saturated while arachidonic acid is unsaturated fatty acid
2) Monoglycerides, diglycerides and triglycerides are lipids having both glycerol and fatty acids
3) Saturated fatty acids have one or more C=C double bonds while unsaturated fatty acids are with-out double bonds
4) Fat and oils are differentiated on the basis of melting point

26) Find the incorrect matching
1) Essential oils- Lemon grass oil
2) Terpenoids-Monoterpenes , diterpenes
3) Polymeric substances- Rubber, gums, nucleotides
4) Pigments- Carotenoids, anthocyanins

27) Glycosidic bond is formed between
1) Carbon and oxygen atoms of two adjacent monosaccharides
2) Carbon and hydrogen atoms of two adjacent monosaccharides
3) Hydrogen and oxygen atoms of two adjacent monosaccharides
4) Two carbon atoms of two adjacent monosaccharides

28) The key features of metaphase are
1) Spindle fibers attach to kinetochores of chromosomes
2) Chromosomes are moved to spindle equator and get aligned along metaphase plate
3) Splitting of centromere

29) Select the correct option

II	
a) Synapsis	1) Anaphase-II
b) Synthesis of RNA and protein	2) Zygotene
c) Action of enzyme recombinase	3) G2 – phase
d) Centromeres do not separate but chromatids move towards opposite poles	4) Anaphase -I
	5) Pachyte

1) a-1,b-2,c-5,d-4
2) a-2,b-3,c-4,d-5
3) a-2,b-1,c-3,d-4
4) a-2,b-3,c-5,d-4

4) Both 1 &2

30) Meiosis is evolutionary significant because it result in
1) Genetically similar daughters
2) Four daughter cells
3) Eggs and sperms 4) Recombinations

31) Once water is absorbed by the root hairs, it can move deeper into root layers by two distinct pathways
1) One is xylem & second in phloem
2) One is active & second is passive
3) One is apoplast & second is symplast
4) One is tracheid & second is vessel

32) Nitrification is done in two steps. In first step NH_3 is converted into nitrite and in second step nitrite is converted into nitrate by
1) Nitrosomonas & Nitrococcus respectively
2) Nitrosomonas & Nitrobacter respectively
3) Nitrococcus & Nitrobacter respectively
4) Both 2 & 3

33) The evidence that during photosynthesis oxygen comes from water
1) Photosynthetic bacteria employ H_2S & CO_2 to form carbohydrates , water and sulphur
2) Isolated illuminated chloroplasts release oxygen if provided with potassium ferrocyanide
3) Isotopic 180 provided as H_2 180 appears as 1802 liberated in photosynthesis
4) All the above

34) CAM plants do not show photorespiration due to
1) Keeping stomata closed during day time
2) Using PEP carboxylase
3) Fixing CO_2 into organic acid in night and releasing Co_2 during day
4) Performing Calvin cycle at night

35) How many molecules of NADH are produced when four molecules of phosphoglyceraldehyde are converted into four molecules of pyruvate ?
1) 2 2) 6 3) 8 4) 4

36) Interfascicular cambium and cork cambium are able to divide and produce cells that once again lose the capacity to divide but mature to perform specific function. This phenomenon is called
1) Differentiation
2) Dedifferentiation
3) Redifferentiation
4) Heterophylly

37) Vermiform appendix is part of
1) Reproductive system
2) Alimentary canal
3) Vascular system
4) Nervous system

38) Which group of three of following statements (1-5) contains all the three statements regarding beriberi ?
1) A crippling disease prevalent among the native population of Africa
2) A deficiency disease caused by lack of thiamine
3) A nutritional disorder in infants and young children
4) Occurs in those countries where the staple diet is polished rice
5) The symptoms are pain from neuritis, paralysis muscle wasting, progressive oedema, mental deterioration and finally heart failure

A) 2,4,5 B) 1,2,4 c) 1,3,5 D) 2,3,5

39) Gaseous (O2 & CO2) exchange between alveoli and blood, and blood and tissues takes place by
A) Simple diffusion
B) Facilitated diffusion
C) active transport
D) All of the above

40) Match the columns I & II and choose the correct combination from the options given

Column I	Column II
a) Eosinophils	1) Involved ininflamma tory reaction
b) Basophils	2) Allergic reactions
c) Neutrophils	3) Responsible for immune response
d) Lymphocytes	4) Phagocytic cells
e) Monocytes	5) Gas transport

A) a-4,b-5,c-1,d-2,e-3
B)a-2,b-1,c-4,d-3,e-5
C) a-1,b-2,c-3,d-4,e-3
D) a-2,b-1,c-4,d-3,e-4

41) Match the columns I & II , and choose the correct combination from the options given

Column I	Column II
a) Superior Vena Cava	p) Carries deoxygenated blood to lungs
	q) Carries oxygenated blood from lungs
b) Inferior Vena Cava	r) Brings deoxygenated blood from lower parts of body to right atrium
c) Pulmonary Artery	
d) Pulmonary Vein	t) Brings deoxygenated blood from upper parts of body into right atrium

1) a-q,b-t,c-r,d-p 2) a-t,b-p,c-q,d-r
3) a-t,b-r,c-p,d-q 4) a-t,b-p,c-r,d-q

42) Match the columns

Column I	Column II
a) Uremia	1) Excess of protein level in urine
b) Haematuria	2) Presence of high ketone bodies in urine
c) Ketonuria	3) Presence of blood cells of urine
d) Glycosurria	4) Presence of glucose in urine
e) Proteinuria	5) Presence of excess urea in blood

A) a-2, b-1,c-3, d-4, e-5
B) a-3, b-5, c-2, d-1, e-4
c) a-5, b-3, c-4, d-2, e-1
D) a-5, b-3, c-2, d-4, e-1

43) The entire process of response to peripheral nervous stimulation , that occurs involuntarily, i.e without conscious effort or thought and requires the involvement of a part of CNS is called a
1) Limbic system
2) Sensory reception
3) Reflex arc 4) Reflex action

44) During transmission of nerve impulse through a nerve fiber , the potential on the inner side of plasma membrane would change
1) First negative , then positive & continue to be positive
2) First positive, then negative & continue to be negative
3) First positive, then negative & again back to positive
4) First negative , then positive & again back to negative

45) A pregnant female delivers a baby who suffer from stunted growth, mental retardation low intelligence quotient & abnormal skin. This is the result of
1) Cancer of the thyroid gland
2) Over secretion of pars distalis
3) Deficiency of iodine in diet
4) Low secretion of growth hormone

46) The two cells at which pollen grains are discharged are
1) Larger generative cell & smaller vegetative cell
2) Larger vegetative cell & smaller body cell
3) Smaller vegetative cell & larger body cell
4) Smaller generative cell & larger vegetative cell

47) Minerals required for the germination of pollen grains on stigma are
1) Ca, B 2) Mn, Ca
3) N, S 4) Fe, Ca

48) The chemical complex which controls the chemotropic movement of Pollen tube in style is
1) K+, salts, amino acids
2) Organic acids , K+
3) Ca,B inositol sugar complex
4) Phenols & lignins

49) When pollen grains of a flower fall on the stigma of another flower of the same plant, this condition is called
1) Genetically self-pollination
2) Genetically self-pollination & ecologically cross pollination
3) Ecologically cross-pollination
4) Genetically cross-pollination and ecologically self-pollination

50) When the body of he ovule , the embryo sac, and the micropyle lie at right angles to the funiculus , the ovule is called
1) Amphitropous 2) Anatropous
3) Campylotropous 4) Hemianatropous

51) Umbilical cord suspends embryo in amniotic cavity and is attached to the midgut region of the embryo. In eutherians, this umbilical cord is formed of the stalk of
1) Yolk sac & amnion
2) Allantois & chorion
3) Yolk sac & chorion
4) Allantois & Yolk sac

52) Find the incorrect match with respect to increase in the levels of following hormones :
1) Oxytocin- Uterine contraction during labor
2) Prolactin- Lactation after child birth
3) Progesterone- Uterine contraction
4) Luteinizing hormone- Stimulates ovulation

Key

24) 1 25) 3 26) 3 27) 4 28) 4 29) 4 30) 4 31) 3 32) 4 33) 4 34) 3 35) 4 36) 3 37) 2 38) 1 39) 1 40) 4 41) 3 42) 4 43) 4 44) 4 45) 3 46) 4 47) 1 48) 3 49) 2 50) 4 51) 2 52) 3

- ట్రేడింగ్ లైసెన్సుల నుంచి తక్‌పట్టీల వరకు..
- మార్కెటింగ్ శాఖలో ఈ-సర్వీస్ విధానం
- మార్కెటింగ్ సిబ్బందికి శిక్షణ
- త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి..



వ్యవసాయ మార్కెట్లలో
అంతా ఆన్‌లైన్‌లోనే..

గాంధారి :

వ్యవసాయ మార్కెట్లలో పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా ఇకపై నుంచి మార్కెటింగ్ శాఖలో ఈ-పాస్ విధానం అమలు కాబోతుంది. వ్యవసాయ మార్కెట్లలో ఇప్పటి వరకు కాగితాలపై జరిగిన పనులు, ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే జరుగనున్నాయి. ట్రేడింగ్ లైసెన్సులు పొందడం, రెన్యూవల్ చేసుకోవడం, మార్కెట్ ఫీజు చెల్లించడం, కమీషన్ ఏజెంట్ లైసెన్సులు తదితర పనులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగనున్నాయి. ఇందుకోసం మార్కెటింగ్ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌ను సంప్రదిస్తే సరిపోతుంది. దేశంలోని కొన్ని రాష్ట్రలో మాత్రమే వ్యవసాయ మార్కెట్లలో ఆన్‌లైన్ విధానం అమలవుతోంది. మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు కృషితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ విధానం అమలు కానుంది.

మార్కెటింగ్ సిబ్బందికి శిక్షణ..

మార్కెట్ కమిటీల్లో కార్యకలాపాలన్ని మాన్యువల్‌గా జరగడంతో, పనులు ఆలస్యమవుతుండడంతో పాటు అవినీతి జరుగుతుంది. ఇప్పటికే కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఈ విధానాన్ని అమలు చేసి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఈ-సర్వీస్ విధానం ప్రవేశపెట్టడానికి మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవసాయ మార్కెట్‌ల్లో పని చేస్తున్న కార్యదర్శులకు, సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. దీనికోసం మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రత్యేక లోగోను సైతం ఆవిష్కరించారు.

జిల్లాలోని మార్కెట్ కమిటీలు..

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు, ఎల్లారెడ్డి, మద్నూర్, గాంధారి, బిచ్కుంద, బాన్సువాడ, సదాశివనగర్, పిట్లం, భిక్కనూర్, బీర్కూర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి. వీటిలో కామారెడ్డి, మద్నూర్ మార్కెట్ కమిటీల్లో స్పెషల్ గ్రేడ్ కమిటీలుగా ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీల పరిధిలో ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతాయి. దీంతో మార్కెట్ కమిటీలకు ఆదాయం పెద్ద మొత్తంలోనే సమకూరుతుంది.

మార్కెట్‌లో లైసెన్సులు పొందడం...

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో వ్యాపారం చేసుకోవడం కోసం ట్రేడింగ్ లైసెన్సు పొందాలంటే మ్యానవల్‌గా దరఖాస్తు చేసుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇకపై లైసెన్సు కావాలనుకునే వ్యాపారులు మార్కెటింగ్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన ఈ-సర్వీస్ యాప్ (టీఎస్ మార్కెటింగ్‌ను)లో రూ.వంద రుసుము చెల్లించి, దరఖాస్తు ఫారాన్ని నింపాల్సి ఉంటుంది. దీంతోపాటు లైసెన్సుకు కావాల్సిన ఇతర పత్రాలను, రూ.5 వేలు లైసెన్సు ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఇలా వ్యాపారులు ట్రేడింగ్ లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. దీంతో పాటు కమీషన్ ఏజెంట్ లైసెన్సు, తక్‌పట్టీ, పర్మిట్లు, రైతుబంధు పథకం, ఇతర రశీదులు, మార్కెట్ ఫీజు చెల్లింపు తదితర అన్ని రకాల లావాదేవీలను ఆన్‌లైన్‌లోనే జరపాల్సి ఉంటుంది.





లావాదేవీల నమోదు సులభం...

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమైతే లావాదేవీలను నమోదు చేయడం సులభంగా ఉంటుంది. మ్యానువల్‌గా పనిచేయడంతో పని భారం పెరగడంతో పాటు సమయం వృథా అవుతుంది.

-మోసీన్ సుల్తానా, గాంధారి మార్కెట్ కమిటీ కార్యదర్శి

ఆన్‌లైన్ విధానంలోనే లావాదేవిలు..

వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీల్లో ఈ-సర్వీస్ విధానం అమలు చేయడం మంచి పరిణామం. ఈ విధానంతో మార్కెట్లో అక్రమాలు, అవకతవకలను అరికట్టవచ్చు. మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది ఇప్పటికే శిక్షణ తరగతులకు హాజరయ్యారు. త్వరలో జిల్లాలోని అన్ని మార్కెట్లలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం కానున్నాయి.

-గంగుబాయి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి

- సీజన్‌ను బట్టి పంట రకాలు ఎంచుకుంటున్న రైతులు
- తక్కువ నీటిని సద్వినియోగం చేసుకుంటూ లాభాలు
- ఆరుతడి పంటల సాగులో మాక్లూర్ మండల రైతుల ప్రత్యేకత


ఏ కాలానికి ఆ కూర

మాక్లూర్:

ఏ సీజన్‌కు ఆ కూరగాయలు పండిస్తున్నారు నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల రైతులు. జిల్లా కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న కారణంగా సరిహద్దు మండ లమైన మాక్లూర్‌లో ఉద్యాన పంటల సాగు అన్నదాతల పాలిట వరంగా మారుతోంది. సీజన్‌ను బట్టి పంట రకాలను మార్చుతూ లాభాలు గడిస్తున్నారు. పంటలు పండించడంలో వినూత్న పంథా అవలంబిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మాక్లూర్ మండల రైతులు. మార్కెట్‌లో పంట డిమాండుకు అనుగుణంగా కూరగాయ పంటలు పండిస్తున్నారు. కాలానికి అనుగుణంగా వచ్చే శుభకార్యాలు, పండుగలను దృష్టిలో పెట్టుకొని కొందరు రైతులు సీజన్ పంటలను చేతికందేలా సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. మాక్లూర్, మదన్‌పల్లి క్యాంపు, కృష్ణానగర్, శాంతినగర్, ముల్లంగి (బి), డీకంపల్లి, రాంచంద్రాపల్లి, చిన్నాపూర్, గుత్ప, మాదాపూర్, అమ్రాద్ తండా, మదన్‌పల్లి తండా తదితర గ్రామాలకు చెందిన కొందరు రైతులు కూరగాయల సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వరి పంటకు అనుకూలంగా లేని భూములతో పాటు, నీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉన్నా బోరుబావుల వద్ద ఆరుతడి పంటలు పండిస్తూ అధిక లాభాలను గడిస్తున్నారు. వరి పంటకు దూరంగా ఉంటూ వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ నీటి వినియోగం తక్కువగా ఉండే కూరగాయ పంటలు టమాట, వంకాయ, బెండ, గోబిగడ్డ, గోబిపువ్వు, మిరప, కరివేపాకు, పాలకూర వంటి ఉద్యాన పంటలు పండిస్తున్నారు. దీంతో పాటు అధిక లాభం పొందుతున్నారు. కాలంతో పాటు, సీజన్‌లో వచ్చే పండుగలను దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలు సాగుచేస్తూ అధిక లాభం పొందవచ్చునే పక్కా ప్రణాళికతో ఆరుతడి పంటల వైపు ఆసక్తి కనబరుస్తూ ప్రగతి పథంలో పయనిస్తున్నారు.



మాదాపూర్‌లో సాగు చేస్తున్న టమాట పంట



బొప్పాయి తోట



సొరకాయల చేను



వంకాయ తోట

దుబాయ్ నుంచి వచ్చి...



కూరగాయ పంటలు పండించడంతో కాలంతో పాటు, నీటి ఆదా అవుతుంది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తే అదృష్టం కలిసివచ్చినట్లే. దుబాయ్ దేశం వెళ్లి మూడు సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చాను. మూడు ఎకరాలకు ఒకే బోరు ఉంది. వరి పంటకు నీరు సరిపోనందున ఆరుతడి పంట టమాట, తోటకూర వేశాను. ఎకరాన రూ.20 వేలు ఖర్చవుతుంది. పంట చేతికి రావడంతో సంతోషంగా ఉంది. అన్ని కలిసొస్తే ఎకరాన రూ.50 నుంచి రూ.లక్ష వరకు సంపాదించవచ్చు. చలికాలం కాబట్టి 6 రోజలకోసారి నీటి పారకం సరిపోతుంది. జేకే రతన్ విత్తనాలు వేశాను. కాయ బాగా కాసింది. అధికారులు చాలా ప్రోత్సహించారు.

- కోలీ సాయిలు, రైతు, మాదాపూర్

వరి కన్నా ఎంతో లాభదాయకం..



వరి కన్న కూరగాయల పంట పండిచ్చుడు ఎంతో మేలు. ఏక కాలంలో రెండు మూడు రకాల కూరగాయల పంటలు పండించవచ్చు. మిర్చి, టమాట, వంకాయ, గోబి, సొర, బెండ పంటలు సులువుగా ఉంటాయి. నీటి వినియోగం అతి తక్కువ కొద్దిపాటి నీళ్లున్న పంట వేసుకోవచ్చు. పురుగుల మందుతో జాగ్రత్త పడితే చాలు. రసాయన మందుల వాడకం ఉండదు. అధికారుల సలహాలు పాటించాలి. ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటుంది.

-భూరోల్ల ఆశన్న, రైతు, ముల్లంగి (బి)

- జిల్లాకు 60 యూనిట్లు మంజూరు
- ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో కేటాయింపు
- భారీగా సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వాలు

సౌర శక్తికి పెరుగుతున్న
ఆదరణ



ఎల్లారెడ్డి, నమస్తే తెలంగాణ:

సౌరశక్తి వినియోగం పెరుగుతున్నది. వినియోగదారుల్లో వస్తున్న అవగాహన కారణంగా మంజూరైన యూనిట్లు వెంటనే లబ్ధిదారులకు చేరుతున్నాయి. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు కామారెడ్డి ప్రాంతం నుంచి వచ్చిన దరఖాస్తుల కంటే ఇప్పుడు రెట్టింపు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీ కారణంగా తక్కువ ధరకు విద్యుత్తు ఉపకరణాలు వస్తుండటంతో వినియోగదారులు పెరుగుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 24 గంటల నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నప్పటికీ తక్కువ ధరతో సౌర విద్యుత్తు వస్తుండటంతో ప్రైవేటు సంస్థలతో పాటు గృహ వినియోగదారులు సైతం ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లు మంజూరు కాగా వాటిని వెంటనే లబ్ధిదారులకు కేటాయించారు అధికారులు. ఉమ్మడి జిల్లా నిజామాబాద్‌లో 120 యూనిట్లు మంజూరు కాగా వాటిలో 109 మాత్రమే కేటాయించారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో యూనిట్లు కేటాయించినప్పటికీ దరఖాస్తులు రాకపోవడంతో అధికారులు 11 యూనిట్లను కేటాయించలేకపోయారు.

విద్యుత్తును 40 నుంచి 60 శాతం పొదుపు చేసుకునేందుకు ఉపయోగపడే సౌర విద్యుత్తుపై ప్రజలకు అవగాహన పెరుగుతున్నది. తక్కువ ఖర్చుతో శాశ్వతంగా సౌరశక్తితో విద్యుత్తును పొందేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాయితీపై ప్లాంట్లను పంపిణీ చేస్తున్నాయి. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ రాయితీలను అందిస్తున్నది. కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లను మంజూరు చేసింది ప్రభుత్వం. ఈ యూనిట్లు 1 నుంచి 5 కిలోవాట్ల వరకు సామర్థ్యం ఉన్నాయి. ఈ ప్లాంట్లు గృహాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, దవాఖానలు, పోలీస్ స్టేషన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నది.

ఆదరణ పెరుగుతున్నది..

కొద్ది నెలలుగా సౌర విద్యుత్తుపై ప్రజలకు అవగాహన పెరుగుతున్నది. ఇంతకు ముందుకన్నా ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయి. కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లు మంజూరు కాగా అన్ని యూనిట్లు లబ్ధిదారులకు కేటాయించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వడంతో వినియోగం పెరిగింది.

-లక్ష్మీకాంతం, ఇంజినీర్, టీఎస్ రెడ్‌కో

ఇలా దరఖాస్తు చేసుకోవాలి..

సౌర విద్యుత్తు యూనిట్ మంజూరు కోసం దరఖాస్తుతో పాటు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు, ఇంటిపై కప్పుపై ఖాళీ స్థలం ఫొటో, ప్రస్తుతం విద్యుత్తు బిల్లులు జత చేయాల్సి ఉంటుంది.

ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో యూనిట్ల కేటాయింపు..

సోలార్ యూనిట్ల కేటాయింపునకు ప్రభుత్వం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేస్తున్నది. జిల్లా పరిధిలో ఎవరు ముందుగా యూనిట్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ముందుగా యూనిట్‌ను కేటాయిస్తుంది. గృహ అవసరాల కోసం 1, 2, 3, 5 కిలోవాట్ల యూనిట్లు అందుబాటులో ఉంటున్నాయి. యూనిట్ల వారీగా ఒక్కో యూనిట్‌కు రూ.85 వేల నుంచి రూ.రెండు లక్షల 20 వేల వరకు సబ్సిడీ లభిస్తున్నది. దీంతో సౌర విద్యుత్తుపై అవగాహన ఉన్నవారు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు.

యూనిట్ల విలువలు.. సబ్సిడీల వివరాలు ఇలా...

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలకు రాయితీ

విభాగం	పూర్తి ధర	కేంద్రం రాయితీ	లబ్ధిదారుడి వాటా
1 కిలోవాట్ ప్లాంటు	1,49,375	44,100	1,05,275
2 కిలో వాట్ ప్లాంటు	2,70,000	88,200	1,81.800
3 కిలో వాట్ ప్లాంటు	3,78,000	1,32,300	2,45,700
5 కిలో వాట్ ప్లాంటు	6,30,000	2,20,500	4,09,500

గృహ అవసరాల వినియోగదారులకు వచ్చే రాయితీలు ఇలా...

విభాగం	పూర్తి ధర	కేంద్రం రాయితీ	రాష్ట్రం రాయితీ	లబ్ధిదారుడి వాటా
1 కిలోవాట్	1,49,375	44,100	45,000	60,275 రు.
2 కిలోవాట్	2,70,000	88,200	45,000	1,38,800
3 కిలోవాట్	3,78,000	1,32,300	45,000	2,00,700
5 కిలోవాట్	6,30,000	2,20,500	నిల్	4,09,500

- ట్రేడింగ్ లైసెన్సుల నుంచి తక్‌పట్టీల వరకు..
- మార్కెటింగ్ శాఖలో ఈ-సర్వీస్ విధానం
- మార్కెటింగ్ సిబ్బందికి శిక్షణ
- త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి..



వ్యవసాయ మార్కెట్లలో
అంతా ఆన్‌లైన్‌లోనే..

గాంధారి :

వ్యవసాయ మార్కెట్లలో పారదర్శకతను పెంపొందించడమే లక్ష్యంగా ఇకపై నుంచి మార్కెటింగ్ శాఖలో ఈ-పాస్ విధానం అమలు కాబోతుంది. వ్యవసాయ మార్కెట్లలో ఇప్పటి వరకు కాగితాలపై జరిగిన పనులు, ఇక నుంచి ఆన్‌లైలోనే జరుగనున్నాయి. ట్రేడింగ్ లైసెన్సులు పొందడం, రెన్యూవల్ చేసుకోవడం, మార్కెట్ ఫీజు చెల్లించడం, కమీషన్ ఏజెంట్ లైసెన్సులు తదితర పనులన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగనున్నాయి. ఇందుకోసం మార్కెటింగ్ శాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌ను సంప్రదిస్తే సరిపోతుంది. దేశంలోని కొన్ని రాష్ట్రలో మాత్రమే వ్యవసాయ మార్కెట్లలో ఆన్‌లైన్ విధానం అమలవుతోంది. మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు కృషితో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ విధానం అమలు కానుంది.

మార్కెటింగ్ సిబ్బందికి శిక్షణ..

మార్కెట్ కమిటీల్లో కార్యకలాపాలన్ని మాన్యువల్‌గా జరగడంతో, పనులు ఆలస్యమవుతుండడంతో పాటు అవినీతి జరుగుతుంది. ఇప్పటికే కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఈ విధానాన్ని అమలు చేసి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఈ-సర్వీస్ విధానం ప్రవేశపెట్టడానికి మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు మార్కెటింగ్ శాఖ అధికారులు వ్యవసాయ మార్కెట్‌ల్లో పని చేస్తున్న కార్యదర్శులకు, సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. దీనికోసం మార్కెటింగ్ శాఖ అధికారులు ప్రత్యేక లోగోను సైతం ఆవిష్కరించారు.

జిల్లాలోని మార్కెట్ కమిటీలు..

కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు, ఎల్లారెడ్డి, మద్నూర్, గాంధారి, బిచ్కుంద, బాన్సువాడ, సదాశివనగర్, పిట్లం, భిక్కనూర్, బీర్కూర్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీలున్నాయి. వీటిలో కామారెడ్డి, మద్నూర్ మార్కెట్ కమిటీల్లో స్పెషల్ గ్రేడ్ కమిటీలుగా ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీల పరిధిలో ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతాయి. దీంతో మార్కెట్ కమిటీలకు ఆదాయం పెద్ద మొత్తంలోనే సమకూరుతుంది.

మార్కెట్‌లో లైసెన్సులు పొందడం...

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో వ్యాపారం చేసుకోవడం కోసం ట్రేడింగ్ లైసెన్సు పొందాలంటే మ్యానవల్‌గా దరఖాస్తు చేసుకోవడంతో పాటు, సంబంధిత అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇకపై లైసెన్సు కావాలనుకునే వ్యాపారులు మార్కెటింగ్ శాఖ ప్రత్యేకంగా రూపొందించిన ఈ-సర్వీస్ యాప్ (టీఎస్ మార్కెటింగ్‌ను)లో రూ.వంద రుసుము చెల్లించి, దరఖాస్తు ఫారాన్ని నింపాల్సి ఉంటుంది. దీంతోపాటు లైసెన్సుకు కావాల్సిన ఇతర పత్రాలను, రూ.5 వేలు లైసెన్సు ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఇలా వ్యాపారులు ట్రేడింగ్ లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. దీంతో పాటు కమీషన్ ఏజెంట్ లైసెన్సు, తక్‌పట్టి, పర్మిట్లు, రైతుబంధు పథకం, ఇతర రశీదులు, మార్కెట్ ఫీజు చెల్లింపు తదితర అన్ని రకాల లావాదేవీలను ఆన్‌లైన్‌లోనే జరపాల్సి ఉంటుంది.





లావాదేవీల నమోదు సులభం...

వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమైతే లావాదేవీలను నమోదు చేయడం సులభంగా ఉంటుంది. మ్యానువల్‌గా పనిచేయడంతో పని భారం పెరగడంతో పాటు సమయం వృథా అవుతుంది.

-మోసీన్ సుల్తానా, గాంధారి మార్కెట్ కమిటీ కార్యదర్శి

ఆన్‌లైన్ విధానంలోనే లావాదేవిలు..

వ్యవసాయ మార్కెట్ మార్కెట్ కమిటీల్లో ఈ-సర్వీస్ విధానం అమలు చేయడం మంచి పరిణామం. ఈ విధానంతో మార్కెట్లో అక్రమాలు, అవకతవకలను అరికట్టవచ్చు. మార్కెట్ కమిటీ కార్యదర్శులు, సిబ్బంది ఇప్పటికే శిక్షణ తరగతులకు హాజరయ్యారు. త్వరలో జిల్లాలోని అన్ని మార్కెట్లలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభం కానున్నాయి.

-గంగుబాయి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిణి


- సీజన్‌ను బట్టి పంట రకాలు ఎంచుకుంటున్న రైతులు
- తక్కువ నీటిని సద్వినియోగం చేసుకుంటూ లాభాలు
- ఆరుతడి పంటల సాగులో మాక్లూర్ మండల రైతుల ప్రత్యేకత

ఏ కాలానికి ఆ కూర

మాక్లూర్:

ఏ సీజన్‌కు ఆ కూరగాయలు పండిస్తున్నారు నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల రైతులు. జిల్లా కేంద్రానికి అతి దగ్గరగా ఉన్న కారణంగా సరిహద్దు మండ లమైన మాక్లూర్‌లో ఉద్యాన పంటల సాగు అన్నదాతల పాలిట వరంగా మారుతోంది. సీజన్‌ను బట్టి పంట రకాలను మార్చుతూ లాభాలు గడిస్తున్నారు. పంటలు పండించడంలో వినూత్న పంథా అవలంబిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. మాక్లూర్ మండల రైతులు. మార్కెట్‌లో పంట డిమాండుకు అనుగుణంగా కూరగాయ పంటలు పండిస్తున్నారు. కాలానికి అనుగుణంగా వచ్చే శుభకార్యాలు, పండుగలను దృష్టిలో పెట్టుకొని కొందరు రైతులు సీజన్ పంటలను చేతికందేలా సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. మాక్లూర్, మదన్‌పల్లి క్యాంపు, కృష్ణానగర్, శాంతినగర్, ముల్లంగి (బి), డీకంపల్లి, రాంచంద్రాపల్లి, చిన్నాపూర్, గుత్ప, మాదాపూర్, అమ్రాద్ తండా, మదన్‌పల్లి తండా తదితర గ్రామాలకు చెందిన కొందరు రైతులు కూరగాయల సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు. వరి పంటకు అనుకూలంగా లేని భూములతో పాటు, నీటి సౌకర్యం అంతంత మాత్రంగానే ఉన్నా బోరుబావుల వద్ద ఆరుతడి పంటలు పండిస్తూ అధిక లాభాలను గడిస్తున్నారు. వరి పంటకు దూరంగా ఉంటూ వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ నీటి వినియోగం తక్కువగా ఉండే కూరగాయ పంటలు టమాట, వంకాయ, బెండ, గోబిగడ్డ, గోబిపువ్వు, మిరప, కరివేపాకు, పాలకూర వంటి ఉద్యాన పంటలు పండిస్తున్నారు. దీంతో పాటు అధిక లాభం పొందుతున్నారు. కాలంతో పాటు, సీజన్‌లో వచ్చే పండుగలను దృష్టిలో పెట్టుకొని ఆరుతడి పంటలు సాగుచేస్తూ అధిక లాభం పొందవచ్చనే పక్కా ప్రణాళికతో ఆరుతడి పంటల వైపు ఆసక్తి కనబరుస్తూ ప్రగతి పథంలో పయనిస్తున్నారు.


మాదాపూర్‌లో సాగు చేస్తున్న టమాట పంట


బొప్పాయి తోట


సొరకాయల చేను


వంకాయ తోట

దుబాయ్ నుంచి వచ్చి...



కూరగాయ పంటలు పండించడంతో కాలంతో పాటు, నీటి ఆదా అవుతుంది. రైతులకు గిట్టుబాటు ధర లభిస్తే అదృష్టం కలిసివచ్చినట్లే. దుబాయ్ దేశం వెళ్లి మూడు సంవత్సరాల తర్వాత తిరిగి వచ్చాను. మూడు ఎకరాలకు ఒకే బోరు ఉంది. వరి పంటకు నీరు సరిపోనందున ఆరుతడి పంట టమాట, తోటకూర వేశాను. ఎకరాన రూ.20 వేలు ఖర్చువుతుంది. పంట చేతికి రావడంతో సంతోషంగా ఉంది. అన్ని కలిసొస్తే ఎకరాన రూ.50 నుంచి రూ.లక్ష వరకు సంపాదించవచ్చు. చలికాలం కాబట్టి 6 రోజలకోసారి నీటి పారకం సరిపోతుంది. జేకే రతన్ విత్తనాలు వేశాను. కాయ బాగా కాసింది. అధికారులు చాలా ప్రోత్సహించారు.

- కోలీ సాయిలు, రైతు, మాదాపూర్

వరి కన్నా ఎంతో లాభదాయకం..



వరి కన్న కూరగాయల పంట పండిచ్చుడు ఎంతో మేలు. ఏక కాలంలో రెండు మూడు రకాల కూరగాయల పంటలు పండించవచ్చు. మిర్చి, టమాట, వంకాయ, గోబి, సొర, బెండ పంటలు సులువుగా ఉంటాయి. నీటి వినియోగం అతి తక్కువ కొద్దిపాటి నీళ్లున్న పంట వేసుకోవచ్చు. పురుగుల మందుతో జాగ్రత్త పడితే చాలు. రసాయన మందుల వాడకం ఉండదు. అధికారుల సలహాలు పాటించాలి. ప్రభుత్వం రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటుంది.

-భూరోల్ల ఆశన్న, రైతు, ముల్లంగి (బి)

- జిల్లాకు 60 యూనిట్లు మంజూరు
- ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో కేటాయింపు
- భారీగా సబ్సిడీలు అందిస్తున్న ప్రభుత్వాలు

సౌర శక్తికి పెరుగుతున్న
ఆదరణ



ఎల్లారెడ్డి, నమస్తే తెలంగాణ:

సౌరశక్తి వినియోగం పెరుగుతున్నది. వినియోగదారుల్లో వస్తున్న అవగాహన కారణంగా మంజూరైన యూనిట్లు వెంటనే లబ్ధిదారులకు చేరుతున్నాయి. ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు కామారెడ్డి ప్రాంతం నుంచి వచ్చిన దరఖాస్తుల కంటే ఇప్పుడు రెట్టింపు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్న సబ్సిడీ కారణంగా తక్కువ ధరకు విద్యుత్తు ఉపకరణాలు వస్తుండటంతో వినియోగదారులు పెరుగుతున్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం 24 గంటల నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేస్తున్నప్పటికీ తక్కువ ధరతో సౌర విద్యుత్తు వస్తుండటంతో ప్రైవేటు సంస్థలతో పాటు గృహ వినియోగదారులు సైతం ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. ఈ సంవత్సరం కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లు మంజూరు కాగా వాటిని వెంటనే లబ్ధిదారులకు కేటాయించారు అధికారులు. ఉమ్మడి జిల్లా నిజామాబాద్‌లో 120 యూనిట్లు మంజూరు కాగా వాటిలో 109 మాత్రమే కేటాయించారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో యూనిట్లు కేటాయించినప్పటికీ దరఖాస్తులు రాకపోవడంతో అధికారులు 11 యూనిట్లను కేటాయించలేకపోయారు.

విద్యుత్తును 40 నుంచి 60 శాతం పొదుపు చేసుకునేందుకు ఉపయోగపడే సౌర విద్యుత్తుపై ప్రజలకు అవగాహన పెరుగుతున్నది. తక్కువ ఖర్చుతో శాశ్వతంగా సౌరశక్తితో విద్యుత్తును పొందేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాయితీపై ప్లాంట్లను పంపిణీ చేస్తున్నాయి. రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ రాయితీలను అందిస్తున్నది. కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లను మంజూరు చేసింది ప్రభుత్వం. ఈ యూనిట్లు 1 నుంచి 5 కిలోవాట్ల వరకు సామర్థ్యం ఉన్నాయి. ఈ ప్లాంట్లు గృహాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, దవాఖానలు, పోలీస్ స్టేషన్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకునే అవకాశం ఉన్నది.

ఆదరణ పెరుగుతున్నది..

కొద్ది నెలలుగా సౌర విద్యుత్తుపై ప్రజలకు అవగాహన పెరుగుతున్నది. ఇంతకు ముందుకన్నా ఎక్కువ దరఖాస్తులు వస్తున్నాయి. కామారెడ్డి జిల్లాకు 60 యూనిట్లు మంజూరు కాగా అన్ని యూనిట్లు లబ్ధిదారులకు కేటాయించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇవ్వడంతో వినియోగం పెరిగింది.

-లక్ష్మీకాంతం, ఇంజినీర్, టీఎస్ రెడ్‌కో

ఇలా దరఖాస్తు చేసుకోవాలి..

సౌర విద్యుత్తు యూనిట్ మంజూరు కోసం దరఖాస్తుతో పాటు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు, ఇంటిపై కప్పుపై ఖాళీ స్థలం ఫొటో, ప్రస్తుతం విద్యుత్తు బిల్లులు జత చేయాల్సి ఉంటుంది.

ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో యూనిట్ల కేటాయింపు..

సోలార్ యూనిట్ల కేటాయింపునకు ప్రభుత్వం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేస్తున్నది. జిల్లా పరిధిలో ఎవరు ముందుగా యూనిట్ కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి ముందుగా యూనిట్‌ను కేటాయిస్తుంది. గృహ అవసరాల కోసం 1, 2, 3, 5 కిలో వాట్ల యూనిట్లు అందుబాటులో ఉంటున్నాయి. యూనిట్ల వారీగా ఒక్కో యూనిట్‌కు రూ.85 వేల నుంచి రూ.రెండు లక్షల 20 వేల వరకు సబ్సిడీ లభిస్తున్నది. దీంతో సౌర విద్యుత్తుపై అవగాహన ఉన్నవారు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారు.

యూనిట్ల విలువలు.. సబ్సిడీల వివరాలు ఇలా...

ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలకు రాయితీ

విభాగం	పూర్తి ధర	కేంద్రం రాయితీ	లబ్ధిదారుడి వాటా
1 కిలోవాట్ ప్లాంటు	1,49,375	44,100	1,05,275
2 కిలో వాట్ ప్లాంటు	2,70,000	88,200	1,81.800
3 కిలో వాట్ ప్లాంటు	3,78,000	1,32,300	2,45,700
5 కిలో వాట్ ప్లాంటు	6,30,000	2,20,500	4,09,500

గృహ అవసరాల వినియోగదారులకు వచ్చే రాయితీలు ఇలా...

విభాగం	పూర్తి ధర	కేంద్రం రాయితీ	రాష్ట్రం రాయితీ	లబ్ధిదారుడి వాటా
1 కిలోవాట్	1,49,375	44,100	45,000	60,275 రు.
2 కిలోవాట్	2,70,000	88,200	45,000	1,38,800
3 కిలోవాట్	3,78,000	1,32,300	45,000	2,00,700
5 కిలోవాట్	6,30,000	2,20,500	నిల్	4,09,500

ఉదా: A = {1, 2, 3, 4}, n = 3

A ఉపసమితుల సంఖ్య ={Ø, {1}, {2}, {3}, {1, 2}, {2, 3}, {1, 3}, {1, 2, 3}}

A శూన్యేతర ఉపసమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1 = 7$

A క్రమోప సమితుల సంఖ్య = $2^n-1 = 2^3-1= 7$

A శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = $2^n-2 = 2^3-2 = 6$

8. ఘాత సమితి

A అనే సమితి ఉపసమితులు మూలకాలుగా కలిగిన సమితిని A ఘాత సమితి అంటారు. దీనిని P(A)తో సూచిస్తారు.

ఉదా:

A = {1, 2}

ఉపసమితుల సంఖ్య ={Ø , {1}, {2},{1, 2}}

P(A) = {Ø, {1}, {2}, {1, 2},

గమనిక: n(A) = x అయితే [n(P(A))] = 2^x

ఉదా:

n(A) = 2 అయితే [n(P(A))] = 2^2 = 4

ఉపసమితుల సంఖ్య అన్నా, ఘాత సమితుల సంఖ్య అన్నా ఒకటే.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

తుల్యసమితులు అన్నీ సమ సమితులేనా?

సమితులు-సంబంధాలు

- సమితులు అనే భావనను అభివృద్ధిపరిచిన జర్మన్ శాస్త్రవేత్త 'జార్జ్ కాంటర్'.
- జార్జ్‌కాంటర్‌ను 'సమితి శాస్త్ర పితామహుడు' అంటారు.

సమితి

సునిర్వచిత వస్తువుల సముదాయాన్ని సమితి అంటారు. ఇక్కడ వస్తువులు అంటే అంకెలు, అక్షరాలు, వ్యక్తులు కావచ్చు.

- సమితిలోని వస్తువులను 'కామా'లతో వేరుపరుస్తూ { } అనే కుండలీకరణం మధ్యలో ఉంచాలి.
- సమితులను సూచించడానికి సాధారణంగా A, B, C మొదలైన గుర్తులను ఉపయోగించాలి.

గమనిక: ఒక సమితిలో ఒక వస్తువు ఒకటి కంటే ఎక్కువ సార్లు పునరావృతమైతే అట్టి వస్తువులను ఒకేసారి గుణించాలి.

ఉదా:

A= {2, 4, 6, 8}

K= {a, e, i, o, u}

R= {O.Uలో పనిచేసే గణితశాస్త్ర అధ్యాపకులు}

1. కింది వాటిలో ఏది సమితి?

ఎ. ఒక తరగతిగదిలోని తెలివైన విద్యార్థులు

బి. కొన్ని వాస్తవ సంఖ్యలు

సి. ఇండియాలోని అందమైన యువకులు

డి. తెలంగాణ గుండా ప్రవహిస్తున్న నదులు

సమాధానం: డి

సమితులలో రకాలు (రూపాన్ని బట్టి)

1. జాబితా రూపం/రోస్టర్ రూపం

- సమితులలోని మూలకాలను ',' లతో వేరుపరుస్తూ { , } అనే కుండలీకరణం మధ్యలో ఉంచుతారు.

ఉదా:

ఆంగ్ల భాషలోని అచ్చుల సమితిని జాబితా రూపంలో కింది విధంగా రాయవచ్చు.

A= {a, e, i, o, u} – జాబితా రూపం/ రోస్టర్ రూపం

N = {1, 2, 3, 4, ...} – జాబితా రూపం

2. లాక్షణిక రూపం/ నిర్మాణ రూపం

- సమితిలోని మూలకాల మధ్యగల సామాన్య ధర్మం ఆధారంగా రాయడం జరుగుతుంది.

ఉదా:

A= {a, e, i, o, u} – జాబితా రూపం

A= {x/x అనేది ఆంగ్ల భాషలోని అచ్చు} – లాక్షణికరూపం

N = {1, 2, 3, 4, ...}

N= {x/xఅనేది ఒక సహజ సంఖ్య}

సంకేతాలు:

- ε అనే గుర్తును 'చెందును' (belongs to) అనే అర్థాన్ని సూచించుటకు వాడుతారు.
- ∉ అనే గుర్తును 'చెందదు' అనే అర్థాన్ని సూచించడానికి వాడుతారు.

ఉదా: X ={1,2,3,4,5}

3 అనే మూలకం X అనే సమితిలో ఉంది. దీనిని గుర్తుపరంగా 3εX గా రాస్తాం.

3 అనే మూలకం X అనే సమితిలో లేదు. కాబట్టి దీనిని గుర్తు పరంగా 6∉X గా రాస్తాం.

సమితులలో రకాలు – (మూలకాలను బట్టి)

1. పరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య పరిమితమైతే దానిని పరిమిత సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది పరిమిత సమితి?

ఎ. A= {x/xεZ, x^2 < 30}



బి. K= {x/xεR, x^2 =1}

సి. R= {x/xεN, x+1=2}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. అపరిమిత సమితి

- ఒక సమితిలోని మూలకాల సంఖ్య అపరిమితమైతే ఆ సమితిని అపరిమిత సమితి అంటారు.

ఉదా:

N ={1,2,3,4, ...}

Z = {.......–3, –2, –1, 0, 1, 2, 3, ...}

W = {0, 1, 2, 3, ...}

3. శూన్య సమితి

- మూలకాలు లేని సమితిని శూన్య సమితి అంటారు. దీనిని Ø, { } లతో సూచిస్తారు.

ఉదా:

1. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. {Ø} బి. {0} సి. Ø డి. పైవన్నీ

2. కింది వాటిలో శూన్యసమితిని గుర్తించండి?

ఎ. A = {పదవ తరగతి ఫెయిలై ఇంటర్ చదివే విద్యార్థులు}

బి. K = {బాలికల కళాశాలలో చదివే బాలురుల సముదాయం}

సి. R= {x/x εN, x+2=2}

డి. పైవన్నీ

సమాధానాలు: 1-డి, 2-డి

కొన్ని ప్రత్యేక సమితులు

1. ఏక మూలక సమితి

- ఒక సమితిలో ఒకే ఒక మూలకం ఉన్న అట్టి సమితిని ఏక మూలక సమితి అంటారు.

ఉదా: కింది వాటిలో ఏది ఏక మూలక సమితి.

ఎ. A = {భారతదేశ మహిళా రాష్ట్రపతుల సముదాయం} లేదా {ప్రతిభాపాటిల్}

బి. K = {సరి ప్రధాన సంఖ్యల సముదాయం} లేదా {0}

సి. R= {x/x εN, x^2=4}

డి. పైవన్నీ

సమాధానం: డి

2. విశ్వసమితి

- ఒక ప్రత్యేక సందర్భంలో మూలకాలన్నింటిని కలిగిన సమితిని విశ్వసమితి అంటారు. దీనిని Ω లేదా μ లతో సూచిస్తారు.

ఉదా: μ= {10లోపు ప్రధాన సంఖ్యలను కలిగిన సమితి}

A = {2} = {సరిప్రధాన సంఖ్యల సమితి}

3. సమ సమితులు

- A సమితిలోని మూలకాలన్నీ B సమితిలో ఉంటూ, B సమితిలోని మూలకాలన్నీ A సమితిలో ఉంటే A, Bలను సమ సమితులు అంటారు.

A, Bలు సమ సమితులైతే A=B అని రాస్తారు.

ఉదా–1:

A= {x/x అనేది follow అనే మాటలోని అక్షరం}

B= {x/x అనేది wolf అనే మాటలోని అక్షరం}

C= {f,o,w,l} లలో సమసమితులు [c]

వివరణ

- జాబితారూపం A = {f, o, l, w}
- జాబితారూపం B = {w, o, l, f}
- జాబితారూపం C = {f,o,w,l}

A = B = C లు సమ సమితులు అవుతాయి.

ఉదా–2:

E = {a, e, i, o, u}

F = {ఆంగ్లభాషలోని అచ్చులు}

వివరణ

E = {a, e, i, o, u}, F = {a, e, i, o, u}

E=F లు సమ సమితులు.

సమితుల కార్డినల్ సంఖ్య

- ఒక సమితిలోని మూలకాల సంఖ్యను ఆ సమితి కార్డినల్ సంఖ్య అంటారు.
- A సమితిలోని మూలకాల సంఖ్యను n(A)తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4} అయితే n(A) =4

1. K = {1, 2, 2, 3, 3, 4} అయితే n(A) =?

సమాధానం: K = {1, 2, 3, 4} = n(A) =4

2. R= {x/x ε mathematics} అయితే n(A) =8

ప్రశ్నలు

1. n(Ø) =

ఎ. 0 బి. 1 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

2. V= {X/X εQ, 0<X<2} అయితే n(V) =?

సమాధానం: n(V) = ∞

Reason: రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలు ఉంటాయి.

ప్రశ్నలు

1. B = {X/X εN, X+4 = 2} అయితే n(B) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: బి

వివరణ

x+4 = 4 N = {1, 2, 3, ...}

0+4 = 4 but 0 ∉N

n(B) = 0

2. C = {X/X εW, X+4 = 4} అయితే n(C) =

ఎ. 1 బి. 0 సి. Ø డి. చెప్పలేం

సమాధానం: ఎ

వివరణ

x+4 = 4

0+4 = 4 so that 0εN

w = {0, 1, 2, 3 ....}

n(c) = 1

3. F = {X/X εIR, X2 = 1} అయితే n(F) =

ఎ. 1 బి. 2 సి. 0 డి. ∞

సమాధానం: బి

వివరణ

F = {x/x εIR, x2 = 1} – లాక్షణిక రూపం

1εIR , 12 = 1 ; –1εIR, (–1)2 = 1

F = {1, –1}

n(F) = 2

4. తుల్య సమితులు

- A, B అనే రెండు పరిమిత సమితులలో మూలకాల

బీవీ రమణ
డైరెక్టర్
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
తాండూరు, వికారాబాద్
9441022571



సంఖ్య సమానమైతే వాటిని తుల్య సమితులు అంటారు.

- అంటే A, B ల మధ్య అన్వేక సాదృశ్యం ఉండాలి.
- A, B లు తుల్య సమితులైతే గుర్తు పరంగా A<———>B లేదా (A∼B) తో సూచిస్తారు.

ఉదా: A = {1, 2, 3, 4}, B = {a,b,c,d} అయితే n(A)=4, n(B) = 4

- n(A)= n(B)
- కావున A, Bలు తుల్య సమితులు.

A<———>B

గమనిక:

- సమ సమితులన్నీ తుల్య సమితులు. కానీ తుల్యసమితులు సమ సమితులు కానవసరం లేదు.

5. ఉప సమితి

- B సమితిలో ఉన్న ప్రతి మూలకం A సమితిలో ఉంటే B అనేది Aకు ఉపసమితి అవుతుంది.
- దీనిని గుర్తు పరంగా B⊂A

ఉదా:

1. A = {1, 2, 3, 4,5, 6}, B = {2, 4, 6}

B⊂A అవుతుంది.

2. B = {2, 4, 6}, B = {2, 4, 6}

B⊂A

గమనిక:

1. ప్రతి సమితి దానికదే ఉప సమితి.

A⊂A (పరావర్తన ధర్మం)

2. శూన్య సమితి ప్రతి సమితికి ఉపసమితి.

6. క్రమోప సమితి

- B⊂A, B≠A అయితే Bను Aకు క్రమోప సమితి అంటారు.

ఉదా:

A = {1, 2, 3, 4,5, 6}, B = {1, 3, 5}

B⊂A, B≠A

7. ఉన్నత సమితి

- B సమితి Aకు క్రమోపసమితి అయితే A సమితిని Bకి ఉన్నత సమితి అంటారు. దీనిని గుర్తుపరంగా A⊃B అని రాస్తారు.

ఉదా:

1. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3}

B⊃A, B≠A

B, Aకు క్రమోప సమితి.

A, Bకు ఉన్నత సమితి. A⊃B

2. A = {1, 2, 3, 4}, B = {1, 2, 3, 4}

B⊂A, B=A

B, Aకు క్రమోప సమితి కాదు, ఉన్నత సమితి కాదు.

గమనిక:

1. A⊂B, B⊂A అయితే A=B అవుతుంది. దీనినే ప్రతిసౌష్టవ ధర్మం అంటారు.

2. A⊂B, B⊂C అయితే A⊂C అవుతుంది. దీనిని సంక్రమణ ధర్మం అంటారు.

3. A సమితిలోని మూలకాల సంఖ్య n అయితే.

i. ఉపసమితుల సంఖ్య =2^n

ii. శూన్యేతర ఉపసమితుల సంఖ్య = 2^n-1

iii. క్రమోప సమితుల సంఖ్య = 2^n-1

iv. శూన్యేతర క్రమోపసమితుల సంఖ్య = 2^n-2

ఇందూరు సిటీ

ntnews.com ntnizamabad.com

నిందితులను కఠినంగా శిక్షించాలి

వినాయక్‌నగర్: వీఆర్ఏలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని కోరుతూ తహసీల్ కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తహసీల్దార్ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గైని దయసాగర్ మాట్లాడుతూ.. పిట్లం మండలం కబ్బాపురం గ్రామంలో ఇసుక మాఫియా రవాణా చేస్తున్న వాహనాలను వీఆర్ఏ నీరడి సాయిలు కారెగావ్‌లో అడ్డుకోవడంతో ట్రాక్టర్‌తో ఢీకొట్టి హత్య చేశారని అన్నారు. వెంటనే నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అదేవిధంగా రూరల్ తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ సువర్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సాయన్న, అబ్బయ్య, అనిల్, బాబు, రాఘవేందర్, జనార్ధన్, లింగం, సాయిలు, అనిల్ పాల్గొన్నారు.



తహసీల్దార్ వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అనాథలకు ఆసరా...ఇందూరు యువత



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు

నిజామాబాద్ స్పోర్ట్స్: నగరంలోని రోడ్డు పక్కన ఉన్న నిరాశ్రయులకు అన్నం తినిపంచారు. అనంతరం దుస్తులను పంపిణీ చేశారు. గురువారం రాత్రి చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ఏసీపీ సుదర్శన్ పోలీసు బృందానికి, ఎన్‌వైకే ఇన్‌చార్జి కోఆర్డినేటర్ ఎం.రాంచంద్రా రావుకు ఇందూరు యువత సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇందూరు యువత వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సభ్యులు ప్రసాద్, వినయ్, శ్రీకాంత్, సాయి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: తెలంగాణ పీఆర్టీయూ సంఘం నిజామాబాద్ జిల్లా క్యాలెండర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తన చాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించి, ప్రభుత్వ విద్య బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శంకర్, జనరల్ సెక్రెటరీ బుచ్చన్న, స్టేట్ లీడర్లు సత్యాగౌడ్, వెంకట రాజారెడ్డి, మనోజ, గంగామోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తన చాంబర్‌లో గురువారం ఆవిష్కరించారు. పదో తరగతి విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించి వంద ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాంది సుశీల్‌కుమార్, మోతె మోహన్, రాష్ట్ర నాయకులు మోతె సాయన్న, రాంచందర్ గైక్వాడ్, గంగాధర్, ప్రభాకర్, రవి, సునిత, సాయిలు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన వాయిదా



ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఐఎఫ్ఏసీ ఎంఈవోలపై చర్యల విషయంలో డీఈవో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 5న డీఈవో కార్యాలయం ఎదుట చేపట్టన్ను నిరసన కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యానంద్ తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనను ఈ నెల 9న నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఎల్లమ్మగుట్ట: విద్యా ప్రమాణాలను పెంచేందుకు వాసవి క్లబ్ ఆఫ్ నిజామాబాద్ సభ్యులు ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన కార్యవర్గ అధ్యక్షుడు బి. నవీన్ ప్రసాద్ నాయకత్వంలో నగరంలోని మిర్చీ కాంపౌండ్‌లో ఉన్న నకాష్ గల్లీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం దత్తత తీసుకున్నారు. వెనుకబడిన ప్రాంతంలోని ఈ పాఠశాలలో కార్మికులు, కూలీల పిల్లలు చదువుతుంటారు. వీరికి నాణ్యమైన విద్యతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వాసవి క్లబ్ ముందుకొచ్చింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఇరుకుల వీరేశం హాజరై మాట్లాడారు. పాఠశాలను దత్తత తీసుకొని అన్ని సౌకర్యాలను పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు. అనంతరం భగవతి డెంటల్ దవాఖాన వైద్యుడు వై.ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు ఉచిత దంతవైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ విశ్వనాథం శ్రీనివాస్, అధ్యక్షుడు బికమిల్ల నవీన్ ప్రసాద్, కార్యదర్శి చిన్న శ్రీనివాస్, బొందుగుల శావణ్, లక్ష్మీపతి, రమేశ్, బాలనర్సింలు, రంగలక్ష్మి, వలపు శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు

ఎమ్మెల్యేకు పలువురి శుభాకాంక్షలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: నగరంలోని అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తాను గురువారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, శివ చరణ్, సాయికృష్ణ, లక్ష్మణ్, సంపత్, నాయకులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ

ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాను నగర ఏసీపీ సుదర్శన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం అర్బన్ ఎమ్మెల్యే కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యేలను కలిసిన వారిలో సీఐలు కూడా శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు పనులు పరిశీలన

వినాయక్‌నగర్: నగరంలోని అర్సపల్లి, నాగారం, రైల్వేగేట్ వద్ద జరుగుతున్న రోడ్ల పనులను ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా మేయర్ ఆకుల సుజాతలో కలిసి గురువారం పరిశీలించారు. జూలై నాటికి పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు.

లైన్‌మన్ బైక్ దహనం

నిజామాబాద్ క్రైం: జిల్లా కేంద్రంలోని శివాజీ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే కంటుకర్ భాస్కర్ రావు అనే వ్యక్తికి చెందిన ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి దహనం చేశారని రెండో టౌన్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. వృత్తిరీత్యా కొరట్‌పల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో లైన్‌మెన్‌గా పని చేస్తున్న భాస్కర్ రావు బుధవారం రాత్రి తన స్ప్లెండర్ ప్లస్ బైక్‌ను తన ఇంటి ముందు ఉంచాడు. గురువారం ఉదయం లేచి చూడగానే బైక్ ఇంటి ముందు లేకపోవడంతో చుట్టుపక్కల గాలించాడు. మానిక్‌భవన్ పాఠశాల పక్కన బైక్ పూర్తిగా దగ్ధమై ఉండడంతో బాధితుడు రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై అంజనేయులు కేసు నమోదు చేసుకొని, సంఘటన స్థలాని సందర్శించి చుట్టుపక్కల వారిని విచారించారు.



పూర్తిగా కాలిపోయిన బైక్

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం- ఎ/సి, ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 6.00, 9.15PM

మహాలక్ష్మి కాంప్లెక్స్- కొత్తపేట 11,15AM
స్వప్న 35 ఎంఎం ఎ/సి- ఆబిడ్స్ 11,30 AM
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి- ఉప్పల్ 11.15 AM
గెలాక్సీ 70 ఎంఎం ఎ/సి- టోలిచౌకి 11.00AM
రాఘవేంద్ర కాంప్లెక్స్- మల్కాజ్‌గిరి 11.15AM

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30 AM

సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.50 AM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 5.30 PM

పరమేశ్వర్ 70 ఎంఎం ఎ/సి- షాద్‌నగర్
తిరుమల 70 ఎంఎం ఎ/సి- నిర్మల్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి- మంచిర్యాల
నర్తకి 70 ఎంఎం ఎ/సి- ఖమ్మం
కృష్ణకళ 70 ఎంఎం ఎ/సి- జనగాం
శ్రీ కృష్ణ టాకీస్ 70 ఎంఎం ఎ/సి- సత్తుపల్లి
శివశక్తి టాకీస్ 70 ఎంఎం ఎ/సి- తాండూర్

SRI VENKATESHWARA FILMS RELEASE

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 6.30 PM, 9.45 PM

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శివపార్వతి 70ఎంఎం - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30

జిపిఆర్-కూకట్‌పల్లి 4.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 4.35, 10.30
M CUBE - అత్తాపూర్ 1.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15
సినీప్లానెట్ - కొంపల్లి 1.30
సినీటౌన్ - మియాపూర్ 9.15
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 4.30

ఆరాధన - తార్నాక 11.00, 2.00, 6.00, 9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
నర్తకి 70ఎంఎం- అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీనివాస 70ఎంఎం- ఉప్పల్ 2.00, 6.00, 9.00PM	జ్యోతి - ఐడిపి బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
	విజేత - బోరబండ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటసాయి - కీసర 11.00, 2.00, 6.00, 9.00
రుక్మిణి - పటాన్‌చెరువు 11.00, 2.00, 6.00, 9.00	శారద - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00

మరియు మీ అభిమాన థియేటర్లలలో.... ASIAN ENTERPRISES

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

11.00, 2.15, 5.45, 9.15

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00
విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.15, 1.00, 3.45, 6.30, 8.35, 11.00
ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.25, 7.15, 10.30 PM
ఐనాక్స్ MP MALL - కాచిగూడ 1.,15, 4.15, 7.20 PM
పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.45, 11.50, 7.35, 10.40PM
పివిఆర్ -పంజాగుట్ట 10.35, 4.25, 7.45, 10.50PM
పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 1.10, 4.50, 7.55, 11.00 PM
బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 1.30, 7.45, 10.45 PM
బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 10.30 PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.25, 7.25, 10.10PM
టివోలి - సికింద్రాబాద్ 4.00PM, 7.30 PM
విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 1.50, 7.30, 10.20 PM
జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.40, 7.20, 10.30PM
సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.15, 7.10, 10.10 PM
సినీపోలిస్-మల్కాజ్‌గిరి 10.15, 1.15, 7.15, 10.15PM
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 6.15PM
మంత్రామాల్ -అత్తాపూర్ 10.00, 1.00, 9.30 PM
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40, 1.40, 7.20, 10.30 PM
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.,15, 8.00, 10.45
రాధిక - కాప్రా 10.30, 1.40, 7.20, 10.30 PM
M CUBE - అత్తాపూర్ 10.40, 4.50, 7.20 PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 2.00, 6.00, 9.00
షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 11.15PM, 6.15 PM
శ్రీదేవి మాల్ - హన్మకొండ 1.25, 7.05, 10.15PM
ఉషాప్రసాద్ - నిజామాబాద్ 1.20, 4.20, 7.15, 10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

ప్రతిమా - కరీంనగర్
దేవి - జనగాం
రామకృష్ణ - షాద్‌నగర్
నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
మెహర్ రంగ - పస్రా

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
లక్ష్మి - యాదగిరిగుట్ట
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
మల్లీశ్వరి - తిరుమలగిరి
సత్యనారాయణ - చండూర్
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణఖేడ్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివె - కొప్పల్
అపర్ణ- మాన్వి

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30		శ్రీదేవి- చిలకలగూడ 11.30, 2.30, 6.30, 9.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	స్వప్న 70 - కాటేదాన్ 11.15, 9.00PM
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	శ్రీ ప్రేమ- తుక్కుగూడ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సూపర్- బాలాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15		కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00, 2.00, 6.00, 9.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	విమల్- బాలానగర్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00	అంబ- మెహదీపట్నం 11.15, 2.15, 6.15, 9.15

బాలికపై లైంగిక దాడికి యత్నం

నందిపేట్ : మండలంలోని బాద్గుణ గ్రామానికి చెందిన బాలికపై లైంగిక దాడికి యత్నించిన యువకుడిపై నిర్భయ చట్టం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. నందిపేట్ మండల కేంద్రానికి చెందిన ఈర్నాల సాయిలు అనే యువకుడు ఆటో నడుపుతుంటాడని, బాలికకు మాయమాటలు చెప్పి ఈ నెల 2న తన ఆటోలో తీసుకెళ్లాడు. నవీపేటలోని బంధువుల ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి యత్నించాడన్నారు. బుధవారం రాత్రి నిందితుడు సాయిలు బాలికను బాద్గుణలో వదిలి వెళ్లాడని, జరిగిన విషయాన్ని బాధితురాలు కుటుంబీకులకు వివరించడంతో తండ్రి ఫిర్యాదు మేరకు నిందితుడిపై నిర్భయచట్టం కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఘటనపై ఆర్మూర్ రూరల్ సీఐ నర్సింహస్వామి, ఎస్సై సంతోష్‌కుమార్ గురువారం బాద్గుణలో విచారణ చేపట్టారు.

కాకతీయ దూరవిద్యలో చేరేందుకు ఆహ్వానం

ఆర్మూర్ టౌన్ : కాకతీయ యూనివర్సిటీ దూరవిద్య విధానం ద్వారా 2017-18 డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మిత్ర డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ డైరెక్టర్ డా. బి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి ఫెయిల్ లేదా పాస్, ఇంటర్మీడియట్ ఫెయిలైన 18 సంవత్సరాలు నిండిన వారు దూరవిద్య ప్రవేశ పరీక్ష వ్రాసేందుకు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష కోసం ఈనెల 20లోగా దరఖాస్తు చేసుకోవాలని, 28న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉత్తీర్ణులైన వారికి నేరుగా కాకతీయ యూనివర్సిటీలో డిగ్రీలో ప్రవేశం ఉంటుందని, వివరాలకు 9849278300 నంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాజగంగారాం

ఆర్మూర్ రూరల్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న విద్యావనరుల కేంద్రంలో గురువారం పీఆర్టీయూ నూతన సంవత్సర డైరీని ఎంఈవో పింజ రాజగంగారాం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, నాయకులు గోపాల్, శ్రీనివాస్, ఎస్ఓఎస్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నిలకడగా ఎస్సారెస్పీ నీటిమట్టం

మెండోరా : మండలంలోని శ్రీరాంసాగర్ రిజర్వాయర్‌లో నీటిమట్టం నిలకడగా ఉంది. కాకతీయ కాలువకు 50, లక్ష్మి కాలువకు 250, గుత్ప ఎత్తిపోతల పథకాలకు 150 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు ఏఈఈ మహేందర్ గురువారం తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులు 90.313 టీఎంసీలు కాగా గురువారం సాయంత్రానికి 1076.10అడుగులు 42.452 టీఎంసీల నీటి నిల్వ ఉందని ఏఈఈ తెలిపారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్ట్ నీటిమట్టం 1087.50 అడుగులు 74.406 టీఎంసీల నీటి నిల్వ ఉంది.

బోరు బావి వేయించిన చారిటబుల్ ట్రస్టు



బోరు బావి తవ్వకాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టు సభ్యులు

కమ్మర్‌పల్లి, నమస్తే తెలంగాణ : మండలంలోని ఉప్లూర్‌లో సురేశ్‌నగర్ కాలనీలో సరసం గంగారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం బోరు బావి తవ్వించారు. కాలనీలో నీటి సమస్య ఉందని స్థానికులు విన్నవించడంతో బోరు బావి తవ్వించినట్లు సభ్యులు తెలిపారు. కాలనీ వాసులు ట్రస్టు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సరసం చిన్నారెడ్డి, సభ్యులు ఆవారి రమేశ్, బద్దం రాజేశ్వర్, బద్దం గంగారెడ్డి, స్థానికులు మాసం సాయిరాం గౌడ్, మెడికల్ సతీశ్, బైండ్ల గంగాధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్‌లో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

హోంమంత్రికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే

నందిపేట్ : మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే హైదరాబాద్‌లో గురువారం మంత్రిని కలిసి ఫైర్‌స్టేషన్ ఏర్పాటు అవసరాన్ని గూర్చి వివరించారు. సుమారు 40 గ్రామాలకు ప్రధాన కేంద్రంగా ఉన్న నందిపేట్‌కు ఫైర్‌స్టేషన్ ఎంతో అవసరమని మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరె గంగాధర్, డీసీసీబీ డైరెక్టర్ మోహన్ రావ్, అయిలాపూర్ సర్పంచి మీసాల సుదర్శన్, నాయకులు అబ్బి గంగారాం తదితరులు పాల్గొన్నారు.



హోంమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పరిశుభ్రతలో మహిళలే ముందుండాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్

ఆర్మూర్ టౌన్ : పరిసరాల శుభ్రతలో మహిళలే ముందుండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్‌స్వాతిసింగ్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీనృసింహస్వామి మందిర ఆవరణలో మహిళా సంఘాల సభ్యులతో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. చెత్త ఆరుబయట వేయవద్దని, కాలనీలకు వచ్చే బల్దియా ట్రాలీల్లోనే తడి, పొడి చెత్త వేర్వేరుగా వేయాలని చైర్‌పర్సన్ సూచించారు. స్వచ్ఛ ఆర్మూర్ సాధనకు అందరూ కలిసి రావాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మోత్కురి లింగాగౌడ్, కౌన్సిలర్లు పండిత్‌ప్రేమ్, కొక్కుల రమాకాంత్, మల్యాల రాజబాబు, పూల నర్సయ్య, సంజయ్‌సింగ్ బబ్లూ, సుంకరి రంగన్న, జో శ్రీనివాస్, బోండ్ల సంతోష్, జాగిర్దార్ శ్రీనివాస్, మలిక్‌బాబా, ఐకేపీ టీఎంసీ ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్

'ముదిరాజ్‌లకు ఉపాధి' ఘనత టీఆర్ఎస్‌దే

మెండోరా : తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ముదిరాజ్‌ల జీవనోపాధికి టీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడిందని ఈ ఘనత టీఆర్ఎస్‌కే దక్కుతుందని ముదిరాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు జెట్టి జనార్దన్ అన్నారు. మండల కేంద్రం మెండోరాలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముదిరాజ్‌ల జీవనోపాధి కోసం ఆయా గ్రామాల్లో ఉన్న చెరువులు, నదుల్లో చేపలు పట్టుకునేందుకు హక్కును కల్పించిందని గుర్తు చేశారు. కొందరు ముదిరాజ్‌లను విమర్శించడంపై గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో మెండోరా, ముప్కాల్, బాల్కొండ, ఏర్గట్ల మండలాల ముదిరాజ్ సంఘాల అధ్యక్షుడు మహేశ్, నర్పయ్య, భోజన్న, రాజేశ్వర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘు సభ్యులు

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

భీమ్‌గల్ : గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దొన్కంటి నర్సయ్య అన్నారు. మండలంలోని బాచన్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన జాతీయ పౌష్టికాహార వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. అనంతరం బాలింతలకు బాలమృతం ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి దొన్కంటి లావణ్య, ఏఎన్ఎం జముల తదితరులు పాల్గొన్నారు.



బాలామృతం అందజేస్తున్న దొన్కంటి నర్సయ్య

ఎమ్మెల్యే కృషితోనే నిధుల మంజూరు


మోటారును ప్రారంభిస్తున్న సర్పంచి, ఎంపీటీసీ

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక గ్రామ పరిధిలోని బీరప్ప ఆలయానికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషి ఫలితంగా బోరు మోటారు మంజూరైందని సర్పంచి సర్మ న్‌నాయక్, ఎంపీటీసీ టీచర్ నర్సయ్య తెలిపారు. ఈ మేరకు వారు బిగించిన బోరు మోటరు పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శంకర్‌నాయక్, శేఖర్‌రెడ్డి, బీరప్ప ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు


గాయపడ్డ ప్రవీణ్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారం(బి) గ్రామంలో గురువారం సాయంత్రం డీసీఎం వ్యాన్, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయని ఎస్సై పూర్ణేశ్వర్ తెలిపారు. ధర్మారం(బి) గ్రామానికి చెందిన గొర్రొట్ల ప్రవీణ్‌కుమార్ తన కారులో నిజామాబాద్ వైపు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాన్ ఢీకొనడంతో డ్రైవింగ్ సీట్‌లో ఉన్న ప్రవీణ్ తలకు బలమైన గాయమైంది. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. ఘటన స్థలానికి హెడ్‌కానిస్టేబుల్ సత్యానందం చేరుకొని ట్రాఫిక్‌ను మళ్లించారు. ప్రస్తుతం ప్రవీణ్ దవాఖానలో కోలుకుంటున్నాడని ధర్మారం సర్పంచి ఈదరకస్తూరి తెలిపారు. డిచ్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ దవాఖానల్లోనే ప్రసవాలకు ప్రోత్సహించాలి

జిల్లా వైద్యాధికారి వెంకట్

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ దవాఖానల్లో గర్భిణులు ప్రసవం చేసుకునేలా గ్రామాల్లోని ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు చొరవ చూపాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్ సూచించారు. డిచ్‌పల్లిలోని 30పడకల దవాఖానలో వైద్య సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. కొద్దినెలల్లోనే దవాఖానలో ఇప్పటి వరకు వంద సిజేరియన్ ఆపరేషన్లను పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి వైద్యులకు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 30 పడకల దవాఖానకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని అదే గుర్తింపును కొనసాగిస్తూ గర్భిణులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి తుకారాం రాథోడ్, మెడికల్ ఆఫీసర్ కట్ట శుభాకర్, డాక్టర్ భానుప్రకాశ్, డాక్టర్ అశ్విని, చంద్రమౌళి, సూపర్‌వైజర్లు కిషన్, వెంకటేశ్, సవిత, పారిజాతం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్

ఆర్టీసీ బస్సులో పొగలు


మరమ్మతు చేస్తున్న డ్రైవర్

ధర్పల్లి: మండల కేంద్రం నుంచి ప్రాజెక్టు రామడుగు మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పొగలు వ్యాపించడంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలిపివేశాడు. ఘటనలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. రామడుగు దాటి యానంపల్లి రోడ్డులో వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుందని ప్రయాణికులు తెలిపారు.

ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఉండాలి

శక్కర్‌నగర్: బోధన్ పట్టణానికి చెందిన శ్రీగురుసిద్ధ మణికంఠ శివాచార్య స్వామికి బోధన్ పట్టణ వీరశైవ, జంగమ సమాజ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. డిసెంబర్ 6న బార్సీలోని దహివడ్‌కర్ బృహన్మఠానికి సన్యాస దీక్షితులుగా పట్టాభిషిక్తులైన అనంతరం మొదటిసారిగా బోధన్ పట్టణానికి గురువారం వచ్చారు. బోధన్ శివారులోని ఆచన్‌పల్లి నుంచి బైక్‌ర్యాలీతో స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిజాయితీగా ఉండాలని, మనిషిలోని భగవంతున్ని గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు ప్రయత్నం చేయాలని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో వీరశైవ, జంగమ సమాజ్ నాయకులు వీఆర్.దేశాయ్, శ్యాంరావ్, పురాణె అజయ్‌కుమార్, యాదవరావు, భక్తులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌కు చేరిన స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలన సభ్యులు

ఆర్మూర్ టౌన్: ఆర్మూర్ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ పరిశీలించేందుకు కేంద్ర బృందం సభ్యులు గురువారం ఆర్మూర్‌కు చేరుకున్నారు. పరిశీలన బృందం సభ్యులను చైర్‌పర్సన్ కశ్యప్ స్వాతిసింగ్, వైస్ చైర్మన్ మోత్కూరి లింగాగౌడ్, కమిషనర్ ఎ.శైలజ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. పట్టణ వివరాలు వారికి వివరించారు. అనంతరం పరిశీలన బృందం సభ్యులు మాట్లాడుతూ.. తామే స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలు తీరు తెలుసుకుంటామని సందేహాలుంటే కమిషనర్‌ను అడిగి తెలుసుకుంటామన్నారు. ప్రజలతోనే నేరుగా మాట్లాడుతామని ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవద్దని సూచించారు. కౌన్సిలర్లు కొక్కుల రమాకాంత్, మల్యాల రాజబాబు, సంజయ్‌సింగ్‌బబ్లూ, జాగిర్దార్ శ్రీనివాస్, బోండ్ల సంతోష్, మలిక్‌బాబా తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ పరిశీలన సభ్యులు



ఇస్లామియా షరియత్‌లో జోక్యం తగదు



సమావేశంలో మాట్లాడుతున్న షేక్ హుస్సేన్

వినాయక్‌నగర్: కేంద్ర ప్రభుత్వం ముస్లిం పర్సనల్ లాలో జోక్యం చేస్తూ తలాక్ విషయంలో బిల్ పెట్టి, మూడు సంవత్సరాల జైలు శిక్ష వేయడం, పలు విషయాల్లో జోక్యం చేసుకోవడం తగదని ముస్లిం పర్సనల్ లా కమిటీ జిల్లా అధ్యక్షుడు షేక్ హుస్సేన్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 6న రాత్రి 8గంటలకు ఖిల్లాలోని పెద్ద ఈద్గా వద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశామన్నారు. ముస్లిములు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫహీం, రెడ్ కో చైర్మన్ ఎస్‌ఏ అలీం, టీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తారీఖ్ అన్సారీ, ఎజాజ్ హుస్సేన్, అన్వర్‌ఖాన్, అబ్దుల్ ఖయ్యూం, జావీద్ పాల్గొన్నారు.

7న బ్రెయిలీ జయంతి

వినాయక్‌నగర్: నగరంలోని టీఎన్జీవో భవన్‌లో లూయిస్ బ్రెయిలీ జయంతిని ఈ నెల 7న నిర్వహించనున్నట్లు అంధుల ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమానికి నగర మేయర్ ఆకుల సుజాత, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అన్నవరం, కేర్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నరాల సుధాకర్, స్నేహ సొసైటీ జిల్లా అధ్యక్షుడు సిద్ధయ్యలు హాజరవుతారని అన్నారు. కార్యక్రమంలో సాయన్న, దత్తాద్రి, చిన్నయ్య, విద్యాసాగర్, ఆరోగ్యరాజ్ పాల్గొన్నారు.

సకల కళల నిలయం రామాలయం

వినాయక్‌నగర్: సకల కళల నిలయం ఖిల్లా రఘునాథ ఆలయమని తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు పర్యవేక్షకుడు గురునాథం అన్నారు. గురువారం ఖిల్లా రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకునేందుకు ఆలయాలు ఎంతో దోహద పడుతున్నాయన్నారు. గీతా సత్సంగం ప్రతినిధి కృష్ణకుమార్ గుప్తా, జనగామ చంద్రశేఖర్ శర్మ, వీఎస్ఆర్ మూర్తి, మాధవరావు ఉన్నారు.

ఆపరేటర్లకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న డీపీఎం నరహరి

నిజామాబాద్ రూరల్: జిల్లాలో ఈ పంచాయతీ బలోపేతం చేసేందుకు నిజామాబాద్ రూరల్, మోపాల్ ఉమ్మడి మండలాల్లోని ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరహరి గురువారం శిక్షణ ఇచ్చారు. ఇంటి పన్నుల మదింపు, 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎలా పొందుపర్చాలో అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యదర్శులు ఉమాకాంత్, గిరిధర్‌రెడ్డి, గంగాధర్, ఉమ, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

జాగృతి మహిళా కన్వీనర్‌కు సన్మానం



అపర్ణను సన్మానిస్తున్న తుల ఉమ

నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు బెల్లం మాధవి అధ్యక్షతన ఉత్తమ సేవ కార్యక్రమాలు చేసిన వారిని గురువారం ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జాగృతి జిల్లా కన్వీనర్ అపర్ణను కరీంనగర్ జిల్లా జడ్పీచైర్మన్ తుల ఉమ సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల మల్లిక, హైదరాబాద్ మహిళా కన్వీనర్ శైలజ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు పావని పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా వెయిట్‌లిఫ్టర్లు



రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా లిఫ్టర్ల బృందం

నిజామాబాద్ స్పోర్ట్స్ : రాష్ట్ర స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన జిల్లా లిఫ్టర్ల జాబితాను సంఘం అధ్యక్షుడు డి. సాయిలు వెల్లడించారు. ఎంపికైన జిల్లా లిఫ్టర్ల బృందం ఈ నెల 6 నుంచి 8 వరకు పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖనిలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి జూనియర్, యూత్ విభాగాల్లో తలపడనున్నారన్నారు. ఎంపికైన వారిలో మమత, మేఘన, జ్యోతి, హన్మంత్‌రావు, వినోద్, సోహైల్, శావెన్ ఉన్నారన్నారు. జిల్లా బృందానికి వ్యాయామ ఉపాధ్యాయుడు బి.గోపి కోచ్ కం మేనేజర్‌గా వ్యవహరిస్తారని అన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచి పాశం కుమార్

ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామంలో మిషన్ భగీరథ పనుల్లో భాగంగా అండర్ గ్రౌండ్ నుంచి వేసిన పైపు లైనింగ్‌తో రోడ్డు గుంతలమయంగా మారిందని వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతూ మిషన్ భగీరథ చీఫ్ సెక్రటరీ జగన్ మోహన్ రెడ్డికి సర్పంచి పాశం కుమార్ వినతి పత్రం అందజేశారు. ఇందల్వాయి సంపు మిషన్ భగీరథ పనులను మిషన్ భగీరథ చీఫ్ సెక్రటరీ గురువారం పర్యవేక్షించారు. స్పందించిన ఆయన త్వరలో రోడ్డు మరమ్మతు పనులను ప్రారంభిస్తామన్నారు. గంగారాం, సునీల్, గ్రామస్తులు ఉన్నారు.

11న ముషీర్‌నగర్‌లో కబడ్డీ జోనల్ టోర్నీ

సిరికొండ: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో యువతరం యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 11,12వ తేదీల్లో సిరికొండ, ధర్పల్లి, భీంగల్, ఇందల్‌వాయి నాలుగు మండలాల నుంచి జోనల్ స్థాయి కబడ్డీ టోర్నీ నిర్వహించనున్నట్లు యువజన సంఘం సభ్యులు తెలిపారు. గెలుపొందిన జట్లకు నగదుతో పాటు ప్రత్యేక షీల్డ్ బహుమతి అందజేస్తామన్నారు. వివరాలకు 9542437746, 7382102853 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

ఎస్సెసీ పరీక్షల ఏర్పాట్లపై సమావేశం

మోపాల్: ఎస్సెసీ కామన్ పరీక్షల ఏర్పాట్లపై మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం సమావేశం నిర్వహించారు. పరీక్షల కేంద్రం మోపాల్‌లో ఏర్పాటు చేస్తున్నందున గదుల వసతిపై సర్పంచి, గ్రామ పెద్దలతో హెచ్‌ఎం వెంకటేశ్వర్‌రావు చర్చించారు. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా మంజూరైన గదుల నిర్మాణాన్ని పూర్తి చేయాలని హెచ్‌ఎం కోరారు. సర్పంచి గణపతి, ఎంపీటీసీ నర్సయ్య, గ్రామ పెద్దలు కల్పించుకొని గదుల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని కోరారు.

సాయిబాబా ఆలయంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న సభ్యులు

నిజామాబాద్ రూరల్: మండలంలోని మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ సుదర్శన్‌రావు, సభ్యులు గొడుగు మల్లేశ్, సీహెచ్ కిశోర్‌కుమార్, యెండల ప్రసాద్, యమున పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను గురువారం వేశారు. ఈ సందర్భంగా గ్రామంలో 568 గేదెలకు, 312 ఆవులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారిణి శిరీష తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నట్ట భోజన్న, ఉప సర్పంచి నర్సారెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమర్‌జీవన్, గ్రామ కమిటీ సభ్యులు, పశువైద్య సిబ్బంది భూమయ్య, అశోక్, అరుణ్, రాజ్ కుమార్, బాబు, బాజన్న పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న సర్పంచి

ఇందూరు తిరుమలలో స్వర్ణామృత ప్రాశన



చిన్నారికి ఔషధం పంపిణీ చేస్తున్న వలంటీర్

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఉన్న ఇందూరు తిరుమల వేంకటేశ్వర దేవాలయంలో గురువారం చిన్నారులకు స్వర్ణామృత ప్రాశన చేశారు. ప్రతి నెలా పుష్యమి నక్షత్రాన్ని పురస్కరించుకొని చేసే ఈ ఆయుర్వేద ఔషధ పంపిణీని గురువారం కూడా కొనసాగించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు వచ్చారు. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఔషధాన్ని పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలోనూ ఈ స్వర్ణామృత మందును విద్యార్థులకు పంపిణీ చేశారు.

తిరిగి ఇదే నెల 31న ఔషధ పంపిణీ...

పుష్యమి నక్షత్రం తిరిగి ఈ నెల 31న ఉన్నందున చిన్నారులకు ఆ రోజు స్వర్ణామృత ప్రసాదం పంపిణీ చేస్తామని ఆలయ నిర్మాణకర్త నర్సింహారెడ్డి చెప్పారు. అయితే ఈ నెలాఖరున బుధవారం సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున స్వర్ణామృత ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో స్వల్ప మార్పు చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఆ రోజు ఉదయం 5 నుంచి 10 గంటల లోపు వచ్చిన పిల్లలకు మాత్రమే ఔషధం పంపిణీ వేస్తామని చెప్పారు. తర్వాత ఆలయం మూసివేస్తామని తెలిపారు.

13న గోదాదేవి కల్యాణం...

ఇందూరు తిరుమల దేవాలయంలో ఈ నెల 13న శ్రీ వేంకటేశ్వరస్వామి-గోదాదేవి కల్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ నిర్మాణకర్త నర్సింహారెడ్డి తెలిపారు. మహా భోగి, సంక్రాంతి వేడుకలు సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ: ప్రభుత్వం స్త్రీనిధి ద్వారా మహిళా సంఘాలకు కల్పిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం డిచ్‌పల్లిలోని స్త్రీశక్తి భవనంలో ధర్పల్లి, డిచ్‌పల్లి, ఇందల్వాయి మండలాలకు చెందిన వీవో, ఓబీ, వీవోఏల శిక్షణ స్త్రీనిధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా నిర్ణీత తేదీలను సమైక్య సభ్యులు రెండుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్త్రీనిధిపై ఎజెండా పెట్టి చర్చలు జరపాలని సంస్థలో ఉన్న సభ్యులందరికీ స్త్రీనిధి సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్వయంసహాయక సంఘాలు స్త్రీనిధి రుణాల మంజూరు గురించి సంఘ సమావేశాల్లో తీర్మానం చేసిన తర్వాతనే అప్పు కోసం దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి సంఘం తప్పనిసరిగా సమృద్ధి పొదుపులు చేసేలా చూడాలన్నారు. స్త్రీనిధికి సంబంధించిన చిన్న సంఘం, గ్రామ సంఘం, సమాఖ్యలు తమ ఖాతా పుస్తకాలను, రుణాల మంజూరు, వసూళ్ల వివరాలను ఎప్పటికప్పుడు బుక్‌లో రాయాలన్నారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు లబ్ధిదారుల సమక్షంలోనే అప్పు దరఖాస్తు పూర్తి చేయాలన్నారు. అప్పు వాయిదాలు, చెల్లించే వివరాలు సభ్యుల వారీగా ఎంట్రీషీట్‌లో నమోదు చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామ సంఘాలు ఏ, బీ గ్రేడ్‌లోనే ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సమావేశంలో డీపీఎం సంధ్యారాణి, శ్రీనిధి మేనేజర్ సతీశ్, సీసీ సురేశ్, నరేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు

విద్యుత్తు కార్మిక సంఘంలో చేరికలు



నిజామాబాద్ అర్బన్/నమస్తే తెలంగాణ: రాష్ట్రం వచ్చిన తర్వాత టీఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు నిరంతర విద్యుత్తును అందిస్తోందని టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో విద్యుత్తు కార్మిక సంఘంలో పెద్ద ఎత్తున చేరారు. వీరికి రాంకిషన్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులంతా ఐక్యంగా ఉండి, పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీఆర్‌వీకేఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. బోధన్ డివిజన్ అధ్యక్షుడిగా ఆర్‌కే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా గజానంద్, కార్యదర్శిగా రాజు, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఈశ్వర్‌ప్రసాద్, కార్యదర్శిగా మల్లికార్జున్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్.రాంకిషన్‌రావు, టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. టీఆర్‌వీకేఎస్ జిల్లా అధ్యక్షుడు శివాజీ గణేశ్, యూసుఫ్ అలీ, నవీన్, రాజేందర్, రాములు, శ్రీనివాస్, బాపురెడ్డి, ప్రమోద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

'జాగృతి'లో వంద మంది యువకుల చేరిక



ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి, గన్నారం, ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 100 మంది యువకులు తెలంగాణ జాగృతి నిజామాబాద్ రూరల్ కన్వీనర్ చల్లగరిగె రాజు ఆధ్వర్యంలో జాగృతిలో చేరారు. మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చల్లగరిగె రాజు మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో అష్టకష్టాలు పడుతున్న యువతకు జాగృతి అండగా నిలుస్తోందన్నారు. వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడంలో తనదైన పాత్ర పోషిస్తోందని చెప్పారు. రూరల్ మండలంలో గ్రామస్థాయి నుంచి జాగృతిని బలోపేతం చేస్తామని చెప్పారు. జాగృతి చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలకు ఆకర్షితమై తాము ఈ సంస్థలో చేరుతున్నామని పలువురు యువకులు అన్నారు. జాగృతి అభివృద్ధికి సైనికుల్లా పనిచేస్తామన్నారు. సీఎం కేసీఆర్‌కు, ఎంపీ కల్వకుంట్ల కవితకు, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జాగృతి ఇందల్వాయి మండల అధ్యక్షుడు నారాయణ, డిచ్‌పల్లి మండల అధ్యక్షుడు బెడిద భాస్కర్, పులి సాగర్, దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, గంగనర్సయ్య, సందీప్, ప్రకాశ్, అనిల్ పాల్గొన్నారు.

జాతీయ ఎన్నార్పీ సదస్సుకు డాక్టర్ శ్రీశైలం

ఖలీల్‌వాడి: వైద్య సంవత్సరం-2018గాను ఇండియన్ అకాడమిక్ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధ్వర్యంలో మహారాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయ పిల్లల సదస్సులో జిల్లా కేంద్రానికి చెందిన పిల్లల వైద్య నిపుణుడు కొట్టూరి శ్రీశైలం పాల్గొన్నారు. ఉత్తర తెలంగాణ నుంచి ఎంపికైన ఏకైక పిల్లల వైద్య నిపుణుడు శ్రీశైలమే కావడం విశేషం. ఈ నెల 1న నాగ్‌పూర్‌లో నిర్వహించిన సదస్సుకు హాజరయ్యారు. నవజాత శిశువుల సంరక్షణ (ఎన్నార్పీ)పై నిర్వహించిన ఈ నేషనల్ పీడికాన్-2018కు వివిధ దేశాల నుంచి పిల్లల వైద్యులు హాజరయ్యారు. వందలాది మంది వివిధ దేశాల నుంచి పిల్లల వైద్యులు పాల్గొన్న ఈ సదస్సులో పాల్గొనడం ఆనందంగా ఉందని డాక్టర్ శ్రీశైలం తెలిపారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఐఏపీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.



ఎన్నార్పీ ఫౌండర్, ఫాదర్ డాక్టర్ విలియం కిన్నన్‌తో శ్రీశైలం

ఇండియన్ వాలీబాల్ క్యాంప్‌నకు లత

నిజామాబాద్ స్పోర్ట్స్ : జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలో రాణించిన లత ఇండియన్ కోచింగ్ క్యాంప్‌నకు ఎంపికైంది. జక్రాన్‌పల్లి మండలం కలిగోట్ గ్రామానికి చెందిన పి.లత జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న నిర్మల హృదయ బాలికల జూనియర్ కళాశాలలో సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 జూనియర్ కళాశాలల క్రీడలో రాష్ట్ర స్థాయి టోర్నీలో రన్నరప్‌గా నిలిచి, అత్యుత్తమ ప్రతిభావంతుల కేటగిరిలో లత రాష్ట్ర జట్టులో స్థానం సాధించింది. జాతీయ స్థాయిలో తనదైన ఆటతీరును ప్రదర్శించింది. దీంతో మూడేళ్లకొకసారి అరుదుగా వచ్చే ఇండియన్ వాలీబాల్ క్యాంప్‌నకు ఎంపికైంది. దేశవ్యాప్తంగా 12 మంది క్రీడాకారులను ఈ సన్నద్ధ శిబిరానికి ఎంపిక చేశారు. కామారెడ్డి జిల్లా నుంచి మరో క్రీడాకారిణి సుప్రియ ఎంపికైంది. వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్ సుశిక్షణలో ఇప్పటివరకు ఎనిమిది సార్లు జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించినట్లు లత తెలిపింది. లతను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ రెవరెండ్ జెసింతా, ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.ఉషారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ మౌనికా బోయపాటి పాల్గొన్నారు.



లతను అభినందిస్తున్న నిర్మల హృదయ యాజమాన్యం

సీఎం కేసీఆర్ చిత్రపటాలకు రైతుల పాలాభిషేకం



పెద్దవాల్గోట్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



కోమన్‌పల్లి సబ్ స్టేషన్ ఆవరణలో...

వేల్పూర్ : మండలంలోని కోమన్‌పల్లి సబ్‌స్టేషన్ ఆవరణలో రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ మిట్టాపల్లి మహిపాల్ మాట్లాడుతూ... వ్యవసాయ సాగుకు 24 గంటల కరెంట్ సరఫరా చేయటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. కార్యక్రమంలో కోమన్‌పల్లి సర్పంచి నవీన్, కుకునూర్ సర్పంచి రాజ్యలక్ష్మి, ఉప సర్పంచి సురేశ్, మెరుగు శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద వాల్గోట్‌లో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చిత్రపటాలకు...

సిరికొండ : మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచి మాలావత్ వసంత ఆధ్వర్యంలో రైతులు సీఎం కేసీఆర్, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యుడు బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రాములు, టీఆర్‌ఎస్ నాయకులు మాలావత్ చందర్ నాయక్, గ్రామస్తులు, తండాపెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా

వక్ఫ్‌బోర్డుకు చెందిన భూమిని రిజిస్ట్రేషన్ చేయించారంటూ ఆందోళన



బోధన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న మైనార్టీ నాయకులు

శక్కర్‌నగర్ : బోధన్ శివారులోని దుద్యాల్ తర్వలోని వక్ఫ్ బోర్డుకు చెందిన ఐదు ఎకరాల 35 గుంటల భూమిని ఇత రులు తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరో పిస్తూ మైనార్టీ నాయకులు గురువారం ఆందోళన చేప ట్టారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఎదుట ధర్నా చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఆందోళన కొనసాగింది. సమాచారం అందిన పోలీసులు మధ్యాహ్నం సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.

బోధన్‌కు చెందిన నాదెల్లి మసీదుకు చెందిన ఈ భూమిని బోధన్‌కు చెందిన మహ్మద్ అహ్మదుల్లా షకీల్ పటేల్ అనే వ్యక్తి సఫీయా బేగం, రియాజుద్దీన్ అనే వ్యక్తుల పేరిట అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారంటూ ఆందోళనకు దిగారు. ఇనాం భూములు అన్యాక్రాంతంగా మార్చిన రిజి స్ట్రార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉదయం కార్యా లయం ప్రారంభించే సమయానికి అక్కడకు చేరుకున్న మైనార్టీ నాయకులు కార్యాలయాన్ని దిగ్బంధించారు. కార్యాలయంలోకి ఎవరూ వెళ్లకుండా అడ్డుకుని తమ సమ స్యను పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. మధ్యాహ్నం సమయంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఏసీపీ ఏ.రఘు, పట్టణ సీఐ జి.వెంకటేశ్వర్లు సిబ్బందితో అక్కడకు చేరుకుని మైనార్టీ నాయకులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరిందుకు సబ్‌రిజిస్ట్రార్ అక్కడ లేకపోవడంతో వచ్చేంత వరకు వేచి చూడాలని పోలీసు అధికారులు చెప్పి నప్పటికీ ఆందోళన విరమించలేదు. సుమారు 4 గంటల అనంతరం సమస్యను పరిష్కరి స్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

బాధ్యులపై కేసు నమోదు....

నాదెల్లి మసీదుకు చెందిన ఇనాం భూమిని అన్యాక్రాం తంగా మార్చేందుకు జరిగిన లావాదేవీల్లో బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేయనున్నట్లు పట్టణ సీఐ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. నాదెల్లి మజీద్ అధ్యక్షుడు సయ్యద్ కలీం అందించిన ఫిర్యాదులో భాగంగా మహ్మద్ అహ్మదుల్లా షకీల్ పటేల్‌తో పాటు సఫీయాబేగం, రియా జుద్దీన్, రిజిస్ట్రేషన్ చేయించిన సబ్ రిజిస్ట్రార్‌పై కూడా కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సంఘటనలో విచా రణ జరిపి భాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహీ రుద్దీన్ బాబర్, హబీబ్‌ఖాన్, మహ్మద్ అబ్దుల్ సమీ, షేక్ అక్తర్ అహ్మద్, షేక్ కలీం, ముస్తాక్ అహ్మద్, అతాఉల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ దివ్యాంగులకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్ : జిల్లాలోని శారీరక, అంధ, బధిర దివ్యాంగులైన నిరుద్యోగులకు హైదరాబాద్ పట్టణంలో పోటీ పరీక్షలకు మూడు నెలల పాటు ఫ్రీ కోచింగ్ ఇవ్వబడునని ఐసీడీఎస్ పీడీ స్రవంతి తెలిపారు. డిగ్రీ, డిగ్రీ సమానమైన కోర్సుల్లో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. దరఖాస్తుదారుని సంబంధిత విద్యార్హతల మార్కుల ఆధారంగా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేస్తామన్నారు. దివ్యాంగులు జిల్లా వయోవృద్ధుల, వికలాంగుల సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ నెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు www.tvcc.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 08462- 251690 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

న్యూసెన్స్ కేసులో ఆరుగురికి జ్యుడీషియల్ రిమాండ్

సిరికొండ : న్యూసెన్స్ కేసులో మండలానికి చెందిన ఆరుగురికి 5 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారని ఎస్సై బషీర్ అహ్మద్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం... గత నెల డిసెంబర్ 31న మండల కేంద్ర పరిధిలోని బొడ్డు మామిడి చెరువులో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన ములుగు లింగం (సిరికొండ), కొండూర్ వాడి రమేశ్, (వాడి), ఆకుల తిర్మల్, నాగపురం తిరుపతి (చీమన్‌పల్లి), సదానందం, లింబాద్రిలపై 70(బీ) యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. వీరిని ఆర్మూర్ కోర్టులో అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ముందు గురువారం హాజరుపర్చగా... న్యాయమూర్తి 5 రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఈ సంఘటనలో ఆరుగురికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం సంచలనాన్ని రేకెత్తించింది. ఆరుగురిలో ఇద్దరు ప్రముఖ పత్రికలకు చెందిన వారు కావడం విశేషం.

15 మందికి రెండు రోజుల జైలు ..

నందిపేట్ : మండల కేంద్రంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల్లో బహిరంగంగా మద్యం సేవించిన 15 మందికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. కొన్ని రోజులుగా బహిరంగంగా మద్యం సేవించడం, మద్యం తాగి న్యూసెన్స్ చేసినవారిని అదుపులోకి తీసుకొని గురువారం ఆర్మూర్ కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

ఒకరికి రెండు రోజుల జైలు..

ఏర్గట్ల : తాగిన మైకంలో పులువురిని దూషించి, గొడవపడ్డ కేసులో ఒకరిని జైలుకు తరలించినట్లు ఏర్గట్ల ఎస్సై బి. హరిప్రసాద్ గురువారం తెలిపారు. ఈ నెల 3న తాళ్ల రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన కొండ సాగర్ అనే వ్యక్తి మద్యం సేవించి గ్రామానికి చెందిన పలువురితో గొడవ పడ్డాడు. గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు కొండ సాగర్‌ను అదుపులోకి తీసుకొని సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు. గురువారం ఆర్మూర్ కోర్టులో హాజరుపర్చగా సాగర్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

నేడు న్యాయవాదుల ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం

నిజామాబాద్ లీగల్ : ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ తెలంగాణ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్‌లో శుక్రవారం నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ నిజామాబాద్ బార్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు ధర్పల్లి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. కోర్టు ప్రాంగణంలో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశానికి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హరిమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. న్యాయవాదులకు ఉద్యోగ విరమణ అనంతరం లభించాల్సిన ఆర్థిక లబ్ధి, హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, న్యాయవాదుల వృత్తికి గొడ్డలి పెట్టులా నిలిచిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 41/ఏ తొలగింపు తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. జిల్లాలోని న్యాయవాదులు సమావేశానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టాలి

డిచ్‌పల్లి, నమస్తే తెలంగాణ : తెలంగాణ విశ్వవిద్యాలయలంలో జరిగిన వీసీ అక్రమాలపై త్రిసభ్య కమిటీ విచారణ చేపట్టాలని ఆల్‌ఇండియా బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షుడు బదావత్ గణేశ్ నాయక్ డిమాండ్ చేశారు. టీయూలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. విచారణ చేపట్టకపోతే నిరాహార దీక్షలు చేస్తామన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జాదవ్ శివనాథ్, జైల్‌సింగ్, బాలకోటి, సంతోష్, యాకన్న, మంతు, హతిరాం, రాంబాబు, పూల్‌సింగ్, రమేశ్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

వరకట్న హత్య కేసులో భర్తకు జీవిత ఖైదు

నిజామాబాద్ లీగల్ : కామారెడ్డి జిల్లా పిట్లం మండల పరిధిలో ఉన్న గడ్డగుండ్లు తాండకు చెందిన రామావత్ రాజుకు భార్య హత్య కేసులో జీవితకారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె.సుదర్శన్ గురువారం తీర్పు వెల్లడించారు. రాజుకు పిట్లం మండలానికి చెందిన లలితతో వివాహం జరిగింది. వివాహ సమయంలో ఆమె బంధువులు రూ. 50వేల నగదు, రెండు తులాల బంగారం కట్నం కాను కలుగా ఇచ్చారు. వీరి దాంపత్య జీవితం ఒక నెల సంతోషంగా సాగింది. మద్యానికి, ఇతర వ్యసనాలకు బానిసైన రాజు భార్య లలితను శారీరక, మానసికంగా వేధింపులకు గురి చేసేవాడు. అదనపు కట్నం తీసుకు రావాలని హింసించేవాడు. రాజు పెట్టిన బాధలు భరించలేక లలిత 14 మార్చి 2016న ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకుంది. తీవ్ర గాయాలపాలైన ఆమెను బంధువులు చికిత్స నిమిత్తం నిజామాబాద్ జిల్లా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విష మించడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మార్చి 20న మృతిచెందిందని పిట్లం పోలీసులు అభియోగపత్రంలో తెలిపారు. నేర విచారణలో భాగంగా మొత్తం 13 మంది సాక్షుల సాక్ష్యాలను నమోదు చేసిన కోర్టు ముద్దాయి రాజుపై వరకట్న హత్య కేసు రుజువైందని ప్రకటిస్తూ జీవిత కారాగార శిక్ష విధిస్తూ జడ్జి సుదర్శన్ తీర్పు చెప్పారు. పోలీసుల తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.సుదర్శన్ రెడ్డి వాదించారు.

రాజుకు నలుగురితో పెళ్లి....

రామావత్ రాజుకు నలుగురు మహిళలతో పెళ్లి జరిగింది. ఇతడి బాధలు భరించలేక ముగ్గురు భార్యలు వారి పుట్టింటికి వెళ్లిపోయారు. చివరగా లలితను పెళ్లి చేసుకొని ఆమె చావుకు కారకుడయ్యాడు.

విద్యార్థులకు ఆరోగ్య అంశాలపై అవగాహన

శక్కర్‌నగర్ : బోధన్ పట్టణ శివారులోని ఇందూర్ మోడల్ స్కూల్‌లో బోధన్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు శ్రీకాంత్ ఆరోగ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు నిత్య జీవితంలో ఎదురయ్యే వ్యాధులను, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. మనం ఎదుర్కొనే 90 శాతం వ్యాధులకు అపరిశుభ్రమైన అలవాట్లే కారణమని అన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల పాఠశాల కరెస్పాండెంట్ కొడాలి కిషోర్, ప్రధానోపాధ్యాయుడు కె.ఎస్. రామారావు, హాస్టల్ ఇన్‌చార్జి అశోక్‌రావు, అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌చార్జి స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరిస్తాం

ఇసుక తరలింపుపై నాళేశ్వర్ గ్రామస్తుల ఒప్పందం

నవీపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని... కానీ నాళేశ్వర్ వాగు నుంచి నిబంధనల ప్రకారమే ఇసుక తీసుకెళ్లాలని గ్రామస్తులు ఎట్టకేలకు అధికారులతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో గ్రామస్తులు గురువారం చర్చలు జరిపారు. వారం రోజుల క్రితం సంబంధిత కాంట్రాక్టర్లు నిబంధనలకు వ్యతిరేకంగా నాళేశ్వర్ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారని గ్రామస్తులు ఇసుక టిప్పర్లను అడ్డుకోవడంతో ఇసుక రవాణా విషయం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఇదే విషయమై ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్ రెడ్డి ఆదేశానుసారం ఇరిగేషన్ ఎస్‌ఈ గంగాధర్, ఈఈ మధుకర్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ వెంకటరమణారావు, స్థానిక తహసీల్దార్ అనిల్‌కుమార్, ఎస్సై నరేశ్,రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులతో చర్చలు జరిపి గ్రామస్తుల షరతుల మేరకు ఇసుక రవాణాకు ఒప్పందం కుదుర్చుకున్నారు.

భరత్‌రెడ్డికి జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు



కోర్టుకు హాజరవుతున్న భరత్‌రెడ్డి

నిజామాబాద్ లీగల్ : నవీపేట్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన వివిధ కేసుల్లో అభంగపట్నం వాస్తవ్యుడు భరత్‌రెడ్డి జ్యుడీషియల్ రిమాండ్‌ను ఈ నెల 18 వరకు పొడిగిస్తూ నిజామాబాద్ ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక విచారణ న్యాయస్థానం ఇన్‌చార్జి జడ్జి కె.సుదర్శన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కారాగారంలో రిమాండ్‌లో ఉన్న భరత్‌రెడ్డిని పోలీసులు గురువారం న్యాయస్థానంలో హాజరుపర్చడంతో న్యాయమూర్తి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నవీపేట్ మండలం అభంగపట్నం దళితులను అవమానపరిచిన కేసులో బెయిల్ వాదనలు విన్న న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నంపై విచారణ



విచారణ చేపడుతున్న ఎంఈవో

రెంజల్ : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు చెందిన శ్వేత అనే విద్యార్థిని బుధవారం భవనంపైనుంచి దూకి ఆత్మహత్యకు యత్నించిన ఘటనపై గురువారం ఎంఈవో గణేశ్ రావు విచారణ చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలను ఉపాధ్యాయులతో మాట్లాడి ఆరా తీశారు. రాత్రి సమయంలో ఉపాధ్యాయులు సక్రమంగా ఉండడం లేదని సమాచారం అందిందని, విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. శ్వేతకు కుడి కాలు విరగడంతో ప్రభుత్వ దవాఖానలో ఆపరేషన్ చేయించినట్లు ఎంఈవో తెలిపారు.

ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి



తిరుమల వెంకన్నను బాల్కొండ ఎమ్మెల్యే, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి గురువారం దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో టీటీడీ ఆలయ అధికారులు ఎమ్మెల్యే దంపతులకు వేద పండితులతో ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలు, పట్టు వస్త్రాలను అందజేశారు.



మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి



స్నేహ సొసైటీ కార్యదర్శి, ప్రిన్సిపాళ్లను సన్మానిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి

వినాయక్‌నగర్ : అంధత్వమనేది ఆరోగ్య, ఇతర కారణాల వలన వస్తుందని నిరాశతో కృంగి పోకుండా లూయి బ్రెయిల్ కనిపెట్టిన లిపి పరికరంతో విజ్ఞానంతో పెంపొందించుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి అన్నారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో ఐసీడీఎస్, స్నేహ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో లూయిబ్రెయిల్ 209 జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది అంధులు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని సివిల్ సర్వీసెస్ పరీక్షలు రాసి కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల ద్వారా అంధులు, మానసిక, శారీరక దివ్యాంగులతో పాటు అనాథలకు కూడా చేయూతనందిస్తున్నామని అన్నారు. ప్రత్యేక హోమ్, పాఠశాలలు స్థాపించి వి ద్యా, వసతులు కల్పిస్తున్నామన్నారు. అంధులు కోరిన విధంగా బ్రెయిల్ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ విగ్రహాన్ని జిల్లా రిసోర్స్ సెంటర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్నేహ సొసైటీ ద్వారా శారీరక, మానసిక దివ్యాంగులను చేరదీసి సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతిలను ఘనంగా సన్మానించారు. అనంతరం నగర మేయర్ ఆకుల సుజాత మాట్లాడుతూ.. ప్రభుత్వం అన్ని విధాలుగా అంధులను ఆదుకుంటుందని, రూ.1500 పింఛన్ అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆర్వో నవనీత, పీడీ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై ప్రత్యేక తనిఖీలు



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి అనిల్

శక్కర్‌నగర్ : బహిరంగ మల విసర్జన రహిత, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల్లో భాగంగా బోధన్ పట్టణంలో గురువారం క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఢిల్లీకి చెందిన ప్రత్యేక అధికారి ఎస్ .అనిల్ తనిఖీలు నిర్వహించారు. పట్టణ శివారులోని పాండు చెరువును, పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బీటీ నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న మరుగుదొడ్లను ప్రత్యేకంగా పరిశీలించి మరుగుదొడ్లకు తలుపులు బిగించాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రజనీకుమారికి సూచించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు. బోధన్‌లో పారిశుధ్య పరిస్థితి పరవాలేదని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ బహిరంగ మల, మూత్ర విసర్జనకు దూరంగా ఉండాలని, ఒక వేళ ఇది కొనసాగిస్తే జరిమానా విధించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి నాయక్, డీఈఈ లింగంపల్లి శివానందం ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన అనురాగ్ జయంత్

శక్కర్‌నగర్ : బోధన్ సబ్ కలెక్టర్‌గా బుధవారం అనురాగ్ జయంత్ బాధ్యతలు స్వీకరించారు. సిక్తా పట్నాయక్‌ను జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్‌గా బదిలీ చేయడంతో మహబూబ్‌నగర్‌లో సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన అనురాగ్ జయంత్‌ను బోధన్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా అనురాగ్ జయంత్ గురువారం సిక్తాపట్నాయక్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో విద్య, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తానని, ప్రభుత్వ అధికారులు, కార్యాలయాల పనితీరు మెరగుపర్చేందుకు చర్యలు చేపడతానని అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన అనురాగ్ జయంత్‌ను తహసీల్దార్ నందాల గంగాధర్, మున్సిపల్ కమిషనర్ అజ్మీరా స్వామి నాయక్‌తో పాటు పలువురు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతించారు. బదిలీపై వెళ్తున్న సిక్తా పట్నాయక్‌ను సబ్‌కలెక్టర్ కార్యాలయ సిబ్బంది సన్మానించారు.



సిక్తా పట్నాయక్ నుంచి బాధ్యతలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ అనురాగ్ జయంత్